తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
తెలుగు-వెలుగు
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :02, సంచిక :292 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం జనవరి 30, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

# కుంభమేళాలో తొక్కిసలాట


PTI

## 20 చేరిన మరణాలు
### కొనసాగుతున్న సహాయ కార్యక్రమాలు

- త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట
- 100 మందికి పైగా గాయాలు
- మోనీ అమావాస్య సందర్భంగా
- 10 కోట్ల మంది భక్తుల రాక
- రద్దీ కారణంగా బారికేడ్ల విరగడంతో ప్రమాదం
- స్పందించిన ముఖ్యమంత్రి యోగి అదిత్యనాధ్
- త్రివేణి సంగమ ఘాట్ లో స్నానాలు నిషేధం
- ఇతర ఘాటలకు భక్తుల మళ్లింపు
- ఇప్పటికే 8 కోట్ల మంది పుణ్య స్నానాలు
- ప్రధాని, రాష్ట్రపతి ఘటనపై దిగ్భాంతి
- ప్రయోగ రాజ్ కు రైళ్లు, బస్సు సర్వీస్ లు రద్దు



**ప్రయోగరాజ్ :** -ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న మహా కుంభ మేళా లో అపశృతి చోటు చేసుకుంది. త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 20మంది భక్తులు మరణించారు. మరో వంద మంది గాయపడ్డారు. మౌని అమావాస్యను పురస్కరించుకుని మూడో అమృత స్నానం కోసం పెద్ద సంఖ్యలో ప్రయాగ్రాజ్ కు భక్తులు తరలిరావడంతో బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. దీంతో సెక్టార్-2లోని భక్తుల తాకిడికి బారికేడ్లు విరిగి భారీ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సుమారు 20 మంది మృతిచెందగా .. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భయపడుతున్నారు. ఘటన జరిగిన వెంటనే స్పందించిన సిబ్బంది.. గాయపడిన వారిని చికిత్స కోసం అంబులెన్సుల్లో సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ ఘటన జరిగిన వెంటనే త్రివేణి సంగమం ఘాట్ ను మూసివేశారు. ఈ ఘాట్ కు భక్తులు రావద్దని, ఇతర ఘాట్ లలో పుణ్య స్నానాలు ఆచరించాలని మైకులలో ప్రచారం చేశారు.

మిగతా 2లో



# నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి ...

- ఇస్రో వందో ప్రయోగం జీఎస్ఎల్‌వీ-ఎస్15విజయవంతం..
- నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్-02ను మోసుకెళ్లిన జీఎస్ఎల్‌వీ
- సరిగ్గా 19 నిమిషాల తర్వాత కక్ష్యలో ప్రవేశపెట్టిన వైనం
- వంద ప్రయోగాలతో సరికొత్త మైలురాయిని చేరుకున్న ఇస్రో
- ఇప్పటి వరకు 548 శాటిలైట్ల ప్రయోగం

2లో

# ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 3న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
- ఫిబ్రవరి 27న పోలింగ్ మార్చి 3న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు
- తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు



2లో

# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

- ఫిబ్రవరి 2 తరవాత రిపోర్ట్ ఆధారంగా కేబినేట్ చర్చ
- మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,జనవరి 29(తెలుగు వెలుగు):** పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసరత్తును ముమ్మరం చేసింది. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అయితే కులగణనకు సంబంధించిన నివేదిక ఇప్పటికే పూర్తయిందని తెలుస్తోంది. ఈ లెక్కన బీసీలకు 42 శాతం సీట్లు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని సమాచారం. మగ్ర కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మంత్రులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయిలో తెలంగాణ నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే ప్రశంసలు అందుకుందని సీఎం చెప్పారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు. సర్వేకు సంబంధించిన ముసాయిదా నివేదిక సిద్ధమైందని, ఫిబ్రవరి 2వ తేదీ నాటికి కేబినెట్ సబ్ కమిటీకి సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశానికి రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫిబ్రవరి 2 తరువాత ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉంది.

వివరాలు 2లో

# ఇస్రో వందో రాకెట్ ప్రయోగం



## దేశానికి గొప్ప విజయం : హరీశ్‌రావు

**హైదరాబాద్,29(తెలుగు వెలుగు):** ఇస్రో వందో ప్రయోగం విజయవంతంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో వందో రాకెట్ ప్రయోగం భారతదేశానికి ఒక గొప్ప విజయమని ప్రశంసించారు. జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్.. ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని తెలిపారు. ఎన్వీఎస్-02 ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ అని.. దీంతో మన సైంటిస్టుల ప్రతిభ అని పేర్కొన్నారు. దేశానికి గర్వకారణమైన రోజు ఇవాళ అని హరీశ్‌రావు ప్రశంసించారు. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు(నావిగేషన్, ముఖ్యంగా నౌకాయానం) అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్‌వీఎస్-01

వివరాలు 2లో

# చరిత్ర తిరగరాసిన సిపిఎం పార్టీ...!!

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ...
- దళిత వర్గాలలో హర్షం...!
- 100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ చరిత్రలోనే ఒక మైలురాయి..
- ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోనే చరిత్ర తీర్గా రాసిన వెస్లీ ...
- ఎప్పుడు కమ్యూనిస్టు పార్టీలో నాయకత్వ స్థాయిలో అగ్రవర్ణాల వారే ఆధిపత్యం ఉండేది..




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి,(గున్నాల అనిల్ రెడ్డి):** ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోనే కమ్యూనిస్టులు ఒక చరిత్ర తిరగ రాశారు.100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ చరిత్రలోనే దళితులకు ఏనాడూ నాయకత్వ అవకాశాలు దొరకలేదు. 100 సంవత్సరాల తర్వాత నేడు దళితులకు అవకాశం దొరకడం , దళిత, బడుగు బలహీనవర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎప్పుడు కమ్యూనిస్టు పార్టీలలో అగ్ర నాయకత్వ స్థాయిలో అగ్ర వర్ణాలే ఆధిపత్యం ఉండేది కానీ,ఇప్పుడు ఉమ్మడి తెలుగు రాష్ట్రలలోనే సిపిఎం పార్టీ లో ఒక దళితుడికి రాష్ట్ర సిపిఎం కార్యదర్శి గా బాధ్యతలు అప్పగించడం ఇదే తొలిసారి కావడంతో ప్రతి ఒక్కరూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటి దాకా బడుగు, బలహీనవర్గాలు జెండా మోయడం వరకే ఇప్పటివరకు పరిమితమయ్యారు. కానీ ఇప్పుడు నాయకత్వం వరకు అభివృద్ధి చెందారు. గత కొన్ని సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలు కనుమరుగై ఉన్న స్థితిలో పార్టీ అధిష్టాన వర్గం ఆలోచించి పార్టీ బలోపేతం కోసం మెరుగైన దళిత నాయకుడిని నియమించడం మళ్ళీ కమ్యూనిస్టు పార్టీలలో ఊతం పోసినట్టు అయింది.సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన జాన్ వెస్లీ, వనపర్తి జిల్లా, అమరచింత గ్రామం కి చెందిన వ్యక్తి.ఈయన 13 జనవరి 1964 లో జన్మించారు. జాన్ వెస్లీ డిగ్రీ వరకు విద్యను అభ్యసించాడు. గత 30 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలలో నిరంతరం పార్టీ బలోపేతానికి కృషి చేశారు. 1978లో వామపక్ష విద్యార్థి ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు . 1996లో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శిగా నియామకమయ్యారు. తర్వాత 1998లో కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా

వివరాలు 2లో

# మహా కుంభమేళాలో తొక్కిసలాట

(మొదటి పేజి తరువాయి)

ఇది ఇలా ఉంటే . ఈ ఘటన పట్ల ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. సమగ్ర విచారణకు ఆదేశించింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, విపత్తు నిర్వహణ సిబ్బంది రంగంలోకి దిగారు. సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాలో సంగం ఒడ్డున జరిగిన తొక్కిసలాటపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. సంగం, అఖారా మార్గ్ వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉందని తెలిపారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తూ, పోలీసులు, పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. భక్తులు ఎక్కడ ఉన్నా అక్కడే స్నానం చేయెుచ్చని, ప్రత్యేకంగా త్రివేణి సంగమం వద్దకే రావాల్సిన అవసరం లేదని సీఎం యోగి తెలిపారు.



## ఏకంగా 8 కోటి పుణ్య స్నానాలు..

మీడియాతో మాట్లాడిన సీఎం యోగి ఆదిత్యనాథ్.. మహాకుంభం మేళాలో నిన్న ఒక్కరోజే 5.5 కోట్ల మంది పవిత్ర స్నానం చేశారని వెల్లడించారు అలాగే మోనీ అమవాస్య సందర్భంగా సుమారు 10 కోట్ల మంది భక్తులు రానుండటంతో రద్దీ వల్ల సంగం వద్ద ఒత్తిడి పెరిగిందని చెప్పారు. పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని, భక్తుల భద్రత కోసం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బుధవారం ఉదయం అఖారా మార్గ్‌లోని బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించిన భక్తుల కారణంగా తొక్కిసలాట జరిగిందని సీఎం యోగి వివరించారు. ఈ ఘటనలో కొందరు భక్తులు గాయపడగా, వారిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. స్థానిక పరిపాలనా అధికారులు భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేశారని చెప్పారు. ఇక నేటి ఉదయానికే వివిధ ఘాట్ లలో సుమారు ఎనిమిది కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారన్నారు.

ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో తొక్కిసలాటతో అఖాడా పరిషత్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. మౌని అమావాస్య సందర్భంగా అమృత స్నానాలు ఆచరించాలన్న నిర్ణయాన్ని రద్దు చేసుకుంటున్నట్లు పరిషత్ అధ్యక్షుడు రవింద్ర పూరి వెల్లడించారు. వసంత పంచమి రోజున స్నానానికి రావాలని విజ్ఞప్తి చేశారు. నాగసాధువులు, అఖడాలు తమ తమ గుడారాలలోనే ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "ఈ సంఘటన జరిగినందుకు మేము బాధపడుతున్నాము. వేలాది మంది భక్తులు మా వెంట ఉన్నారు%ొ% ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ రోజు స్నానంలో అఖాడా పరిషత్ పాల్గొనకూడదని నిర్ణయించుకున్నాం. ప్రజలకు నా విజ్ఞప్తి, ఈ రోజు కాకుండా వసంత పంచమి రోజు స్నానానికి రావాలి" అని పూరి చెప్పారు.

## రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి..

ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ప్రయాగ్జ్ మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటన బాధాకరం. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, ఈ ఘటన కలచివేసిందని, అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటోన్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. "ప్రయాగ్జ్ మహా కుంభమేళా లో చోటుచేసుకున్న విషాదం తీవ్ర విచారకరం. ఈ ఘటనతో తమ ప్రియమైన వారిని కోల్పోయిన భక్తులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులకు స్థానిక యంత్రాంగం అన్నివిధాలా సాయం చేస్తోంది. దీని గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ తోనూ మాట్లాడా. రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాఅని ట్విట్ చేశారు.

## నిర్వహణ లోపంతోనే తొక్కిసలాట:రాహుల్ గాంధీ

ఈ ఘటన పట్ల లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గాయపడ్డ వాళ్లు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి మెరుగైన వైద్య సహాయాన్ని అందజేయాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి సూచించారు. నిర్వహణ లోపలే దీనికి కారణమని రాహుల్ గాంధీ, ఖర్గే వ్యాఖ్యానించారు. అమృత్ స్నాన్ చేయడానికి దేశం నలుమూలల నుంచి కోట్లాదిమంది భక్తులు వస్తారని తెలిసి కూడా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. సామాన్య భక్తుల కంటే వీఐపీల సేవలో అధికారులు తరించారని విమర్శించారు. మహా కుంభమేళా ముగియడానికి ఇంకా చాలా సమయం ఉందని, అమృత్ స్నాన ఘడియలు, తేదీలు ఇంకా ఉన్నాయని, ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తలను తీసుకోవాలని రాహుల్ గాంధీ సూచించారు. వీఐపీ కల్చర్‌కు ఫుల్ స్టాప్ పెట్టాలని, సామాన్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్షతగాత్రులకు వీలైనంత సహాయం అందజేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ప్రత్యక రైళ్లు.. బస్సులు రద్దు

మౌని అమావాస్య సందర్భంగా కుంభమేళా లో విపరీతమైన రద్దీ కారణంగా తొక్కిసలాట తో దీనదయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్ నుంచి ప్రయాగ్ రాజ్ వెళ్లడానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక రైళ్లను నిలిపివేసినట్లు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రైల్వే డివిజన్ కమర్షియల్ మేనేజర్ మనీష్ కుమార్ తెలిపారు. అధికారుల నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు సాధారణ రైళ్లు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు.పుణ్యస్నానాలు ఆచరించేందుకు త్రివేణి సంగమం ఘాటు భక్తులు వస్తున్న వాహనాలు, బస్సులను ప్రయాగ్జ్ సరిహద్దుల్లో 24 గంటల పాటు నిలిపివేశామన్నారు జిల్లా మేజిస్ట్రేట్ దినేష్ చంద్ర పేర్కొన్నారు. కుంభమేళా ప్రాంతంలో ఇప్పటికే పది కోట్ల మంది ప్రజలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తుండడంతో 24 గంటల పాటు ఇతరులను అనుమతించట్లేదని పేర్కొన్నారు. మరోవైపు.. ఇతర ప్రాంతాల నుంచి ప్రయాగ్ కు వస్తున్న రైలు సర్వీస్ లను ఆపివేయలేదని భారతీయ రైల్వే అధికారులు తెలిపారు అయితే ప్రయోగలో రద్దీ దృష్ట్యా దీన్ దయాళ్ స్టేషన్ లోనే నిలిపివేస్తున్నామన్నారు.. ఇక్కడ పరిస్థితి చక్కబడిన తర్వాతే రైళ్లను ప్రయోగకు నడుపుతామన్నారు.. ఇక తిరుగు ప్రయాణం కోసం ప్రయాగ్రాజ్ నుంచి భక్తులను తిరిగి తీసుకువెళ్లేందుకు అదనంగా దాదాపు 360 ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేశామన్నారు. రైల్వేస్టేషన్లో రద్దీని ఎప్పటికప్పుడు నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు.

# కుంభమేళా ఘటనపై సిఎం దిగ్భ్రాంతి

**హైదరాబాద్,జనవరి 29(తెలుగు వెలుగు):** మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేసారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం, ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం ఆదుకోవాలని, గాయపడినవారికి సరైన వైద్యం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సాయం అందించడానికి సిద్ధంగా ఉందన్నారు.

# ఇస్రో వందో రాకెట్ ప్రయోగం

(మొదటి పేజి తరువాయి)

ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగన తల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది.

# వరంగల్‌లో కలకలం రేపుతున్న ఉగ్రవాదుల కదలికలు

**వరంగల్,జనవరి 29(తెలుగు వెలుగు):**వరంగల్‌లో ఉగ్రవాదుల కదలికలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. నగరానికి చెందిన వ్యక్తికి పాకిస్తాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు గుప్పుమన్నాయి. ఉగ్రవాదుల కదలికల ప్రచారంతో వరంగల్‌లో తీవ్ర కలకలం రేగుతోంది. వరంగల్ జానిపీరీలకు చెందిన జక్రియాకు పాకిస్తాన్ టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నాయని నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ మేరకు అతన్ని చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈనెల 25న శ్రీలంకకు వెళ్తుండగా.. జక్రియాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, కొంతకాలంగా వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద నిందితుడు జక్రియా బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. అతనికి కొన్నేళ్లుగా పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం


**పెద్దపల్లి,జనవరి 29(తెలుగు వెలుగు):** పెద్దపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి వద్ద కారు కల్వర్టును ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న 9 మందిలో ఇద్దరు స్పాట్ లోనే చనిపోయారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరి చనిపోయారు. దీంతో మృతుల సంఖ్య ముగ్గురికి చేరింది. మిగిలిన వారికి తీవ్ర గాయాలయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కూడా రోడ్డు ప్రమాదం జరిగింది. మహదేవపూర్ అయ్యప్ప స్వామి ఆలయం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. 353 నేషనల్ హైవేపై అదుపుతప్పి మైలురాయిని బైక్ కొట్టింది. ఒకరికి తీవ్రగాయలు కాగా, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించారు.

# త్రిషకు కల్వకంట్ల కవిత అభినందనలు

**హైదరాబాద్:** మహిళల అండర్-19 టీ20 ప్రపంచ కప్ టోర్నీలో రికార్డు సెంచరీతో చరిత్ర సృష్టించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభినందనలు తెలిపారు. ప్రపంచ స్థాయిలో త్రిష సత్తా చాటడం మనందరికీ గర్వకారణం. భవిష్యత్తులో త్రిష మరింత రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష.. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళల ప్రపంచకప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. మంగళవారం స్కాట్లాండ్‌తో జరిగిన సూపర్ సిక్స్ పోరులో త్రిష (59 బంతుల్లో 110 నాటౌట్, 13 ఫోర్లు, 4 సిక్సర్లు) 53 బంతుల్లోనే శతకం బాది ఈ టోర్నీలో మొట్టమొదటి సెంచరీ చేసిన క్రికెటర్‌గా తన పేరును రికార్డుల పుస్తకాలలో సువర్ణాక్షరాలతో లిఖించుకుంది. త్రిషతో పాటు మరో ఓపెనర్ కమిలిని (42 బంతుల్లో 51, 9 ఫోర్లు) మెరవడంతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 208 పరుగుల భారీ స్కోరు చేసిన సంగతి తెలిసిందే.

# ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,జనవరి 29:**ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ ఉంటుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. కాగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. వీటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజ కవర్గానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. అటు ఏపీలో ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.



# నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి



**తిరుపతి,జనవరి 29:**భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో బుధవారం ఓ సరికొత్త మైలురాయిని చేరుకుంది. రెండోతరం నావిగేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇస్రోకు ఇది వందో ప్రయోగం. శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ తెల్లవారుజామున 6.23 గంటలకు నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన జియోసింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్-ఎఫ్ 15 (జీఎస్ఎల్‌వీ-ఎఫ్ 15).. తాను మోసుకెళ్లిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని సరిగ్గా 19 నిమిషాల తర్వాత 322.93 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది.ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మాట్లాడుతూ.. ఇస్రో ఇప్పటి వరకు 100 ప్రయోగాల్లో ఆరు జనరేషన్లకు చెందిన 548 శాటిలైట్లను ప్రయోగించినట్టు తెలిపారు. వీటి మొత్తం బరువు 120 టన్నులని పేర్కొన్నారు. వీటిలో 433 విదేశీ ఉపగ్రహాలు ఉన్నట్టు వివరించారు. ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాల్లో మూడు చంద్రయాన్ మిషన్లు, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య ఎల్1, ఒకే ప్రయోగంలో 104 శాటిలైట్లు, నావిగేషన్, భూ పర్యవేక్షణ ఉపగ్రహాలు ఉన్నట్టు తెలిపారు.కాగా, తాజాగా కక్ష్యలో ప్రవేశపెట్టిన ఎస్‌వీఎస్-02 ఉపగ్రహం ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. దీని బరువు 2,250 కిలోలు. ఇస్రో చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు ఇది మొదటి ప్రయోగం. వ్యవసాయంలో సాంకేతికత, విమానాల నిర్వహణ, మొబైల్ పరికరాల్లో లొకేషన్ తదితర సేవలను ఈ ఉపగ్రహం అందిస్తుంది.

# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేసిన విషయం తెలిసిందే. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. దీంతో పల్లెలకు కేంద్రం నుంచి గ్రాంట్లు రావడం లేదు. త్వరగా ఎలక్షన్లు నిర్వహిస్తే కేంద్రం నిధులు వస్తాయి. ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందితే.. ఆ నివేదికపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై దానిని ఆమోదిస్తుంది. తర్వాత బీసీ గణనకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా ఉండేందుకు న్యాయనిపుణులతో రివ్యూ చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రకియను ఫిబ్రవరి రెండో వారంలోగా నిర్వహించాలని నెలాఖరులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది. రిపోర్టు వచ్చిన తర్వాత మరోసారి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. కానీ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది. ఫిబ్రవరి 2 లోపు కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తామని డెడికేషన్ కమిషన్ ప్రభుత్వానికి తెలిపింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2 తరువాత మరోసారి సమావేశమై పంచాయతీ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. రిజర్వేషన్లపై పాత పద్ధతిలోనే వెళ్లాలా లేక న్యాయ స్థానాలలో పెంచుకునే అవకాశం పొందాలా అనేదానిపై సర్కార్ తర్జన భర్జనకు గురవుతోంది. న్యాయ నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో ఎలక్షన్స్ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

# చరిత్ర తిరగరాసిన సిపిఎం పార్టీ...!!

(మొదటి పేజీ తరువాయి)



ఎన్నికయ్యారు. అలాగే 1997లో సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ ఎన్నిక, ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలో ఉన్నారు. రంగారెడ్డి జిల్లా 2022లో జరిగిన సిపిఎం పార్టీ రాష్ట్ర మూడో మహాసభలో కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అలాగే కుల వివక్షకు వ్యతిరేకంగా, దళితుల హక్కుల కోసం పొలిటి బ్యూరో సభ్యులు బివి. రాఘవులతో కలిసి సైకిల్ యాత్ర చేపట్టారు. వెస్లీ నేతృత్వంలో కెవిపిఎస్ పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో జస్టిస్ ఉన్న యొక్క మిషన్ ఏర్పాటు చేశారు. అలాగే కెవిపిఎస్ పదేళ్ల పోరాటం ఫలితంగా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేశారు.ఇది దేశంలోనే తెలంగాణలో తొలిసారి అమలైంది., సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర బృందంలో జాన్ వెస్లీ సభ్యులుగా విధులు నిర్వహించారు. ఇప్పుడున్న పరిస్థితులను బట్టి సిపిఎం అగ్రనాయకత్వం నేడు ఆయన పనితీరును గమనించి నాయకత్వ పగ్గాలను అప్పగించారు. జాన్ వెస్లీ నియమిస్తేనే తెలుగు రాష్ట్రాలలో పార్టీ మనుగడ కొనసాగే పరిస్థితి ఉందని ఆలోచించి అగ్రనాయకత్వం బాధ్యతలను అప్ప చెప్పారని సిపిఎం నాయకులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా కమ్యూనిస్టు పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొంది.



# బీజేపీకి పని చేస్తేనే అవార్డులు ఇస్తారా...?

- బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి
- తెలంగాణ నుంచి తరిమికొట్టాలి
- జిల్లా కాంగ్రెస్ నేత కోనాపూర్ బక్కప్ప

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** తెలంగాణ ప్రజా యుద్ధ నౌక గద్దర్ పట్ల అవమానకరంగా మాట్లాడిన కేంద్రమంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోనాపూర్ బక్కప్ప బుధవారం రోజు ఆయన మీడియాతో మాట్లాడారు,బండి సంజయ్ మాటలు గల్లీ లిడార్ కంటే హీనంగా ఉన్నాయని అన్నారు,తన పాటలతో ఉద్యమన్నీ అగ్రుతలుగించారని అన్నారు,ఆయన జీవితం మొత్తం పేద,బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం,తెలంగాణ కోసం త్యాగం చేశారన్నారు,ఒక గొప్ప తెలంగాణ అమరుడిని పట్టుకొని కించపరిచేలా మాట్లాడడం బండి సంజయ్ కుసంస్కారనికి నిదర్శనం అన్నారు,తెలంగాణ ఉద్యమంలో గద్దర్ గారి పాత్ర మారువలేనిదని తెలంగాణ సంస్కృతి,కళలు గద్దర్ పాటలు,కవితల్లో ప్రతిబింబిస్తాయని దగ్గర గారు మరణించినప్పుడు ప్రధాని మోదీ గారు పంపిన సంతాప లేఖలో పేర్కొన్నారని గుర్తు చేశారు,అలాగే బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్నా సమస్యలు,బాధలు గద్దర్ తల కవితలతో,పాటలతో ప్రజలను



చైతన్య పరుస్తూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు,కళలు కవితలను పునర్జీపచేయడంలో గద్దర్ పాత్ర కీలకం,ఆయన కృషి ఎప్పటికి నిలిచిపోతుందని కొనియాడారు, దేశ ప్రదానే గద్దర్ సేవలను గుర్తు చేస్తే,తెలంగాణలో పుట్టి,తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన బండి సంజయ్ గద్దర్ గురించి దురుసుగా అవమానించి దుర్మాగంగా మాట్లాడటం సరికాద న్నారు, తెలంగాణను అవనించిన బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రంలో ఉండే అర్హత లేదన్నారు,తెలంగాణలో ఉండాలంటే గద్దర్ గారికి అలాగే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.





## మౌని అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** బుధవారం మౌని అమావాస్య సందర్భంగా.. సంగారెడ్డి లోని మోర్ సూపర్ మార్కెట్ వద్దగల లేబర్ అడ్డా వద్ద ఉదయం 8.30 లకు అమావాస్య అన్నదానం-అల్పాహారం కార్యక్రమంలో భాగంగా రోజువారి కూలీలకు 300 మందికి వేడి వేడి.. జొన్న రొట్టెలు, పప్పు.. ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కొంపల్లి విద్యాసాగర్, పుల్లూరి ప్రకాష్, ఇరుకుళ్ళ ప్రదీప్ కుమార్, నామా భాస్కర్, నామా శ్రీనివాస్, బుస్స నాగరాజు, పోల మధు, కొత్త రవీందర్, చంద్రశేఖర్, చెన్న ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘంలో పదవి కాలం ముగించుకున్న చైర్పర్సన్ కౌన్సిలర్లకు కేటీఆర్ హరీష్ రావుల చిరు సన్మానం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ , మాజీ మంత్రులు హరీష్ రావు , కేటీఆర్ ఆశీస్సులతో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నాయకత్వంలో సదాశివపేట పట్టణ అభివృద్ధికి పాటు పడి ఇటీవల పదవీకాలం ముగించుకున్న సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ , వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు హైదరాబాద్ లో హరీష్ రావు, కేటీఆర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం వారిని శాలువాతో సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అపర్ణ శివరాజ్ పాటిల్ , మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ , సాతాని శ్రీశైలం, కంది ఇంద్రమోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, ముబ్బిన్ మొహియోధిన్, పిల్లిగుండ్ల వీరేశం, ఆత్మకూర్ నాగేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్

**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో:** ఫిబ్రవరి 15వ తేదీ నాటికి గ్రామాల్లో ఉన్న అన్ని చెత్త సంపద కేంద్రాలు వినియోగంలోకి రావాలని లేకపోతే సంబంధితులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ వీడియో కాన్ఫరెన్స్ లో హెచ్చరించారు.పంచాయతీరాజ్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం ఎంపీడీవో నరేంద్ర రెడ్డి,ఈఓఆర్డి మేడపాటి సత్యనారాయణ రెడ్డి(ఎం ఎస్ ఎన్ రెడ్డి)ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ గంగాధర్, పంచాయితీ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించి సంపద కేంద్రంగా తరలించాలని క్రాప్ మిత్రాలను నియమించుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా కిచెన్ వేస్ట్ ద్వారా తయారైన కంపోస్ట్ ఇంటి ఆవరణలో పండించే కూరగాయ మొక్కలకు వాడుకోవడం మంచిదని సూచించారు.అదే విధంగా కుమారప్రియంలో డిపిజిపి సభ బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు డస్ట్ బిన్లు పంపిణీ చేశారు.



# నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కూకట్పల్లి , మూసాపేట సర్కిల్స్ డిప్యూటీ కమిషనర్లతో సమీక్ష

- కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్పల్లి :** నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కూకట్పల్లి మూసాపేట సర్కిల్స్ డిప్యూటీ కమిషనర్లతో సమీక్ష మంగళవారం మూసాపేట మున్సిపల్ కార్యాలయంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, గారు సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంక్వయిరీ మరియు కేటాయింపు అర్హులైన వారందరికీ రేషన్ కార్డుల జారీ శానిటేషన్ మరియు టౌన్ ప్లానింగ్ లో జరుగుతున్న పెద్ద ఎత్తున అవినీతి పై రమేష్ గారు ఇరువురు డిప్యూటీ కమిషనర్లతో చర్చించారు అధికారుల అలసత్వం అవినీతి కారణంగానే నియోజవర్గంలో అక్రమ భవన నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని నిరోధించాల్సిన అవసరం ఉందని రమేష్ గారు పేర్కొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ .పి .నాగిరెడ్డి గారు మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని కొందరు ప్రభుత్వ ఉద్యోగులు ఔట్సోర్సింగ్ సిబ్బంది మరియు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు యొక్క అరాచకాల పట్ల స్పందిస్తూ ఇలా అన్నారు . గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ శాఖల లోని కొంతమంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చట్ట విరుద్ధంగా అవినీతి సంపాదనకు అలవాటు పడి పేద ప్రజలను దోచుకుంటున్నారు అని ,ముఖ్యంగా భవన నిర్మాణాల దగ్గర అక్రమ వసూళ్ళు చేస్తున్నారు అన్నారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలనలో ఇలాంటి దుర్మార్గాలు వేలల్లో లక్షల్లో జరిగిన కూడా వాటిపై ఎలాంటి చర్యలు లేకపోవడం చూస్తుంటే ఈ అక్రమ వసూళ్ల వ్యవహారానికి అండగా కుకట్పల్లి ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు ఉన్నారు అనేది చాలా స్పష్టంగా తెలుస్తుందిగత పది సంవత్సరాల కాలంగా ట్రాన్స్ఫర్లు జరగకుండా కూకట్పల్లి ప్రాంతంలోనే స్థిరంగా ఉద్యోగాలు చేస్తున్నటువంటి ప్రభుత్వ శాఖలలో ఉన్నటువంటి కొందరు అధికారులు స్థానిక BRS నాయకులతో స్నేహ సంబంధాలు బలపడి తమ తమ నిబంధనలను అతిక్రమించి మరి అవినీతి కార్యక్రమాలకు అక్రమ కట్టడాలకు సహకరిస్తూ ఆర్థికంగా లబ్ధి పొందుతున్నారు అని పేర్కొన్నారు...ఎవరైనా చట్టబద్ధంగా పోరాటం చేసి అక్రమ నిర్మాణాలను ఆపివేసినా, కోర్టు ఆర్డర్ల ద్వారా వాటిని తొలగించే ప్రయత్నం చేసినా కూడా దానిని కాంగ్రెస్ పార్టీ కి ఆపాదిస్తుంది, గత బార్ అండ్ రెస్టారెంట్ పార్టీ పాలనలో అభివృద్ధి జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో కూల్చివేతలు జరుగుతున్నాయి అని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు అని నాగిరెడ్డి గారు వాపోయారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చట్టబద్ధంగా న్యాయబద్ధంగా అన్ని అనుమతులతోటి ఎన్నో కాలనీలు నిర్మాణం జరిగాయని, కానీ పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అక్రమంగా పార్కులు చెరువులు స్మశానాలు ప్రభుత్వ భూములు ఎన్నో వందల వేల ఎకరాలు ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు నిర్మించుకున్నారు కాబట్టే అవి కూల్చివేయబడుతున్నాయని, ఈ నిజాన్ని అంగీకరించలేక గుమ్మడికాయల దొంగ ఎవడు అంటే భుజాలు తడుముకున్న చందాన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అతని హయాంలో నెలకొన్న కబ్జా కాలనీ లకు అక్రమ కట్టడాలకు అండగా నిలబడుతూ ,మంచి చేస్తాడు అని నమ్మకంతో గెలిపించుకున్న పేద ,మధ్య తరగతి వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తున్నారు అని తెలిపారు. తనకు అనుకూలమైన ప్రభుత్వం ఉద్యోగులకు ట్రాన్స్ఫర్లను ఆపించి తన పరిధిలోనే ఉంచుకొని తన ఇష్టానుసారంగా అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను వేదిస్తున్నారు అని నాగిరెడ్డి గారు అన్నారు.ఏదైనా ఒక ఇల్లు నిర్మాణం జరుగుతూ ఉంటే ఆ ఇంటి ఇరువైపులా ఉండేవారికి ఏదైనా ఇబ్బంది ఉండి వారు ఫిర్యాదు ఇస్తే దాని పట్ల టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవడం సబబు, కానీ ఆ ప్రాంతానికి ఏ సంబంధం లేని వ్యక్తి ఎవరో ఒకరు ఫిర్యాదు చేస్తే దానిపట్ల ఎలాంటి విచారణ చేయకుండా నోటీసులు తీసుకెళ్లి ఇంటికి అంటించడం, నిర్మాణం ఆపేయాలని బెదిరించడం, తరువాత ఆ నిర్మాణదారుడు దగ్గర నుంచి కొంత మొత్తం వసూలు చేయడం జరుగుతూ ఉందని కొన్ని సందర్భాలలో ఒక్కొక్క స్లాబ్ కి లక్ష రూపాయల చొప్పున ఎన్ని స్లాబులు వేసుకుంటే అన్ని లక్షల రూపాయలు వసూలు చేయుట జరుగుతుంది, కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కలిసి బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తులను పైలట్లుగా నియమించుకొని ప్రతిరోజు ఊరు ,వాడ, గల్లి, గల్లి తిరగటం ఎక్కడెక్కడ నిర్మాణాలు జరుగుతుంది ఎక్కడ బోర్లు వేస్తున్నారు అనే సమాచారం అంతా తీసుకోవడం వారి ద్వారా బ్లాక్ మెయిలింగ్ చర్యలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేయడం జరుగుతూ ఉన్నా కూడా పది సంవత్సరాలుగా ఎలాంటి చర్యలు లేకపోవటం చూస్తుంటే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వ్యవస్థలను తన అవినీతికి , అక్రమాలకు, ఏలా వాడుకుంటున్నాడొ తెలుస్తోంది అని నాగిరెడ్డి గారు అన్నారు. 90 శాతం అభివృద్ధి మేమే చేసాము అని చెప్పుకునే మాధవరం కృష్ణారావుకి అసలు అభివృద్ధి అంటే అర్థం తెలుసా అని? సూటిగా అడుగుతున్నాను అన్నారు. అభివృద్ధి చేస్తున్నాము అనే సాకు చూపించి కాంట్రాక్టులు కొట్టేశారు, కమిషన్లు నొక్కేశారు ,కోట్లకు కోట్ల డబ్బుని బొక్కేశారు నాగిరెడ్డి గారు పేర్కొన్నారు. అభివృద్ధి అనే అంశాన్ని ఒక స్కేలుతో కొలిస్తే ప్రజల జీవన



ప్రమాణ స్థాయి ఎంత మెరుగుపడింది , సౌకర్యాలు ఎంత మెరుగుపడ్డాయి, ఉపాధి అవకాశాలు ఎంత పెరిగాయి, వారు వాడే వస్తువు వినియోగము, ఇలా అనేక కొలతల ద్వారా నిర్ధారిస్తారు అని మాధవరం కృష్ణారావు కి తెలియకపోవటం అతని అజ్ఞానానికి నిదర్శనం అని నాగిరెడ్డి గారు అన్నారుపెండిల్లు చేసుకుని పిల్లలకు పది సంవత్సరాలు వచ్చినా కూడా రేషన్ కార్డులు ఇవ్వడం జతగాని "బార్ అండ్ రెస్టారెంట్ పార్టీ"గడిచిన 10 సంవత్సరాల పాలనలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయడం చేతగాని ప్రభుత్వం మీది, నిరుద్యోగ భృతి ఇస్తాము అని చెప్పి తాగుబోతు వాగ్దానాలు చేసి నిరుద్యోగులను నిండా మోసం చేసింది మీ ప్రభుత్వం కాదా సూటిగా ప్రశ్నించారు. పెద్ద పెద్ద భవనాలు కట్టి ,వాటికి రంగులు వేసి, పార్కుల కట్టి మొక్కలు పెంచి వాటి చుట్టూ ఫుట్పాత్ వ్యాపారులు అడ్డ ఏర్పాటు చేసి వాళ్ళ దగ్గర అద్దెలు దండుకొని దానిని అభివృద్ధిగా చూపిస్తే ఎవరూ కూడా సమ్మతించరు అని నాగిరెడ్డి గారు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో రేవంత్ రెడ్డి గారి ప్రజాప్రభుత్వము, ప్రజా పాలనలో రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి చివరి పౌరుడి వరకు అందే విధంగా పాలన సాగుతుందని,, అవినీతి అక్రమాలు ,అన్యాయాలు ఏ స్థాయిలో ఉన్న వాటి పై మేము రాజ్యాంగ బద్ధంగా పోరాటం చేసి నిర్మూలిస్తాము అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పి నాగిరెడ్డి తెలియజేశారు. ఈ సమావేశంలో బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణుగారు, Amc చైర్మన్ పుష్పా రెడ్డి, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఫతేనగర్ డివిజన్ ప్రెసిడెంట్ కె రమేష్ఇతర కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# ప్రతి కాలనీలో వీధి దీపాలు (స్ట్రీట్ లైట్స్) సమస్యలను పరిష్కరిస్తాం





- కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో నూతన వీధి దీపాలు (స్ట్రీట్ లైట్స్)ను అమరుస్తున్న పనితీరును స్థానిక నాయకులు,కాలనీవాసులతో కలసి పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ...లి మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో నూతన వీధి దీపాలు (స్ట్రీట్ లైట్స్)ను అమరుస్తున్న పనితీరును స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలసి పరిశీలించడం జరిగినదని, మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలలో విడతల వారీగా నూతన విధి దీపాలను (స్ట్రీట్ లైట్స్) ను ఏర్పాటు చేస్తామని, కాలనీల వారీగా నూతన వీధి దీపాలు అమర్చడం జరుగుతున్నది అని, ప్రతి కాలనీలలో పనిచేయని విధి దీపాలను పునరుద్ధరిస్తూ విధి దీపాలను అమర్చే పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు, డివిజన్ పరిధిలోని ఎద్దైన కాలనీలలో విధి దీపాల సమస్య వుంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్ట్రీట్ లైట్స్ సూపర్ వైజర్ శ్రీనివాస్, స్టాలిన్ నగర్ కాలనీ వాసులు రాణి, వెంకటేష్, శ్యామల, నరేష్, మొహిన్ బాయి , హనుమంతరావు సాగర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల...

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి పొలిటికల్ :** రెండు తెలుగు రాష్ట్రాలలో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూలు ఖరార్ అయింది. తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒకటి పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి, ఆంధ్రప్రదేశ్ లో రెండు పట్ట భద్రులకు, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఆయా నియోజకవర్గాల్లో షెడ్యూలు విడుదల చేశారు. వీటికి సంబంధించిన ఎన్నికల ప్రకటన అధికారులు విడుదల చేయనున్నారు. ఫిబ్రవరి 3న వీటికి సంబంధించిన ప్రకటన ఎన్నికల సంఘం ప్రకటించనుందని ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుందని మార్చ్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని ఈ ఎన్నికలు జరగనున్న జిల్లాలలో వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి రాబోతుందని అన్నారు.

## సదాశివపేట పట్టణ అభివృద్ధికి 4కోట్ల 40 లక్షలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** అధికారం ఉన్న లేకున్నా సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు.సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారం తో సదాశివపేట పట్టణంలో పథకం ద్వారా మంజురైనా సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ లకు సంబంధించిన 14 పనులకు గాను రూ. 4 కోట్ల 40 లక్షలకు టెండర్ ప్రక్రియ మొదలైంది.సదశివాపేట పట్టణ ప్రజలు చింత ప్రభాకర్ కు ధన్యవాదలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే సదాశివపేట పట్టణ అభివృద్ధికి పనులు ప్రారంభం అవుతాయాని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ప్రాధాన్యం దక్కేలా చూడాలి

### - కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ప్రాధాన్యం దక్కేలా చూడాలనీ ఫిబ్రవరి 1న ప్రకటించే కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించాల నీ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి పేర్కొన్నారు. అప్పులు తెలంగాణగా మారిన తెలంగాణకు కేంద్రం ఆర్థిక సహాయం అందించాలన్నారు.గత ప్రభుత్వం నుంచి కూడా కేంద్ర బడ్జెట్లో బిజెపి అన్యాయమే చేస్తుంది.కేంద్ర మంత్రులుగా ఉన్న తెలంగాణ రాష్ట్ర కేంద్ర మంత్రులు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నట్లు చెప్పారు.ఈసారి కూడా కేంద్ర బడ్జెట్లో నిధులు రాబట్ట లేనప్పుడు ఎన్డిఏ బిజెపి ప్రభుత్వం, తెలంగాణ కేంద్ర మంత్రులు తెలంగాణ సమాజాన్ని కావాలనే మోసం చేస్తున్నట్లుగా భావించవలసి ఉంటుంద నీ శివ చౌదరి పేర్కొన్నారు.

## అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖరని సన్మానించిన అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు



**అన్నపురెడ్డిపల్లి జనవరి 29 (తెలుగు వెలుగు ప్రతినిధి):** పోలీసుల అమరవీరుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకొని గత సంవత్సరం సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ అంశంపై జరిగిన వ్యాసరచన పోటీలో తెలంగాణ రాష్ట్రంలోనే అన్నపురెడ్డిపల్లి ఎస్సై సిహెచ్ చంద్రశేఖర్ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచారు.దీనికి గాను హైదరాబాదులో నిర్వహించిన సభలో రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు బహుమతిని, అందుకున్న సందర్భంగా పరస వెంకట్ మరియు వనమా గాంధీ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ... మర్యాదపూర్వకంగా ఆయన ను కలిసి స్వీట్ తినిపించి,శాలువాకప్పి,అభినందించి జీవితంలో ఇంకా మరెన్నో ఉన్నత అవార్డులు, పదవులు పొందాలని ఆకాంక్షించారు. పరసా వెంకట్, వనమా గాంధీ ,అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రారంభోత్సవానికి సిద్ధంగా ప్రియాంక కాలనీ పోచమ్మ దేవాలయం

- ఈనెల 30,31.వ తేదీలలో ప్రతిష్టాపన ఉత్సవ కార్యక్రమాలు.
- సర్వాంగ సుందరంగా ఆలయం ముస్తాబు.







**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట కేంద్రంలోని ప్రియాంక కాలనీలో ఈనెల 31న జరుగునున్న పోచమ్మ దేవాలయం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రియాంక కాలనీ కమిటీ విద్యుత్ దీప కాంతులతో నూతన ఆలయాన్ని సర్వాంగ సుందరంగా సిద్ధం చేశారు.. గత కొన్ని నెలలుగా ప్రియాంక కాలనీ కమిటీ ఆధ్వర్యంలో దాతల ద్వారా విరాళాలను సేకరించి వేగవంతంగా ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు.. నిర్మాణం పూర్తవడంతో ఈ నెల 30 నుండి వేద పండితుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు జరగనున్నాయి.. ఈనెల 30 నుండి గణపతి పూజ.. ..పుణ్యాహచనము ..వరుణ పూజ.. అఖండ దీపారాధన నవగ్రహ పూజ.. చతు షష్టి వాస్తు.. క్షేత్రపాలక సర్వశోభద్ర మండల దేవత పూజలు అగ్ని ప్రతిష్టాపన లాంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారని.. 31వ తేదీ శుక్రవారం నాడు యంత్ర ప్రతిష్టాపన అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన జరుగునని ఆలయ కమిటీ తెలిపింది.. 31 నాడు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగును అని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## పలువురు ప్రముఖులకు వివాహ ఆహ్వాన పత్రిక





**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ జె ఆర్ సి కన్వెన్షన్ విష్పర్ వ్యాలీలో వచ్చేనెల 8వ తేదీన తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమారుడు, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల శ్రీగిరి ప్రకాశ్ రెడ్డి సుమ దంపతుల కుమార్తె సుమేఘ రెడ్డి వివాహం సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలకు వివాహ ఆహ్వాన శుభ పత్రిక అందించడం జరిగింది. ఉండవల్లిలో విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, విజయవాడలో గ్రామీణ అభివృద్ధి శాఖ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మున్సిపల్, అర్బన్ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, బీసీ వెల్ఫేర్ మంత్రి సవిత కు వివాహ శుభలేఖను అందించి వివాహానికి ఆహ్వానించి వధూవరులను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు.ఇప్పటికే పలువురు ప్రముఖులకు ఎమ్మెల్యే దంపతులు స్వయంగా వెళ్లి పెళ్లి కి ఆహ్వానించడం జరిగింది.

## పాపిరెడ్డి కాలనీ అభివృద్ధి కోసం ఆవు దూడ గుర్తుపై ఓటేసి గెలిపించాలి: మాజీ అధ్యక్షుడు చంద్రారెడ్డి విజ్ఞప్తి





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పాపిరెడ్డి కాలనీ మరింత జరగాలంటే ఆవు దూడ గుర్తుపై ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి అభ్యర్థించారు. కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో ఫిబ్రవరి 7న జరిగే ఎన్నికల్లో మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి మరో మారు అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో తనకు కేటాయించిన ఆవు దూడ గుర్తుపై బస్తి వాసులు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బుధవారం చంద్ర రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు పర్యాయాలు అధ్యక్షునిగా గెలుపొందిన తాను బస్తీకి ఎనలేని సేవలు అందించిన విషయాన్ని బస్తివాసులు గుర్తు పెట్టుకొని ఫిబ్రవరి 7 న జరిగే ఎన్నికల్లో మరోమారు గెలిపిస్తే బస్తీని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కొన్నారు. బస్తీలో నీటి శోఖాన్ని సృష్టించేందుకు బస్తి అధ్యక్షునిగా పోటీలో ఉండి పులి గుర్తుతో బస్తి వాసులు అందర్నీ మింగేసే ప్రయత్నం చేస్తున్న ప్రత్యర్థిని బస్తివాసులు తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బస్తి లో తిరిగే పులి అనే మృగాన్ని తరిమికొట్టి సాధు జంతువైన ఆవు దూడలను ఆదరించాలని ఈ సందర్భంగా చంద్ర రెడ్డి తెలిపారు.

## డయల్ యువర్ డిఎం విజయవంతం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలుగు వెలుగు):** కొత్తగూడెం ఇల్లందు పట్టణాలకు చెందిన ఆర్టీసీ ప్రయాణికుల సలహాలు సూచనలను తెలుసుకునేందుకు బుధవారం కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా డయల్ యువర్ డిఎం ఫోన్ ఇన్ ప్రోగ్రామ్ కు ప్రయాణికులు తమ సమస్యలు సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది. ఇల్లందు నుండి మాణిక్యారంకు బస్సు కావాలని ఇల్లందు నుండి గుండాల నుండి శెట్టుపల్లికి బస్సును నడిపించాలని కోరడం జరిగిందన్నారు. కొత్తగూడెం నుండి ఖమ్మం వైపు వెళ్లే పల్లెవెలుగు సర్వీస్ ను పడమటి నర్సాపురంలో హాస్టల్ దగ్గర బస్సు ఆపాలని ఖమ్మం నుండి లేదా ఇల్లందు నుండి ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ బల్లేపల్లి దగ్గర బస్సు ఆపాలని కోరినట్లుగా పేర్కొన్నారు. ఖమ్మం నుండి వయా ఇల్లందు కొత్తగూడెం మీదుగా మణుగూరుకు బస్సు కావాలని భద్రాచలం మణుగూరు నుండి వచ్చే కొత్తగూడెం కలెక్టర్ ఆఫీస్ దగ్గర బస్సులు ఆపాలని కొత్తగూడెం నుండి సాయంత్రం 5.30 నిమిషాల తర్వాత బస్సు ఖమ్మంకు పల్లెవెలుగు కావాలని ఇల్లందు నుండి ఖమ్మంకు ఎక్స్ప్రెస్ సర్వీస్ శాంతినగర్ దగ్గర రిక్వెస్ట్ గా ఆపాలని కోరినట్లుగా వివరించారు. తదితర సమస్యలను తమ దృష్టికి తీసుకురాగా వినతులను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని విద్యార్థులు చేసిన వారికి తెలియజేయడం జరిగిందని డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ వివరించారు.

## సంక్షేమానికి "నవ లిమిటెడ్" పెద్దపీట

- సామాజిక సేవలతోనే గుర్తింపు
- ప్రధానంగా విద్య ఆరోగ్యంపై ఫోకస్ పెట్టడం శుభ సూచకం
- తాసిల్దారు ఎండి.ముజాహిద్
- జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు సదుపాయాల కల్పన
- ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం









**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 29(తెలుగు వెలుగు):** ప్రభుత్వ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న నవ లిమిటెడ్ సేవలు మరువలేనివని తాసిల్దార్ ఎండి.ముజాహిద్ అన్నారు. పాల్వంచ నవ లిమిటెడ్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం బూర్గంపాడు మండల పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్మించిన వాష్ రూమ్స్ ప్రహరీ గోడను తాసిల్దార్ ఎండి.ముజాహిద్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంచి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడం హర్షణీయమన్నారు. అంతేకాకుండా ఆరోగ్య సేవలకు సైతం చేయూత నివ్వడం వంటి సేవలు చేయడం మరువలేని విషయమని పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి నవ లిమిటెడ్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.పద్మ మాట్లాడుతూ తరగతి గదులకు ఫ్యాన్ లు ట్యూబ్ లైట్స్ ఏర్పాటు అలాగే ప్రహరీగోడా వాష్ రూమ్స్ వంటి మౌలిక సదుపాయములు కల్పించడంలో నవ లిమిటెడ్ ఎంతో కృషి చేసిందని తెలిపారు. జనరల్ మేనేజర్ సి ఎస్ ఆర్ ఎం జి ఎం ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం విద్య జీవనోపాదుల కార్యక్రమాలను వివరించారు. గత నాలుగు దశాబ్దాలుగా పలు ప్రభుత్వ పాఠశాలలో చేస్తున్న విద్యా కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థితిని అధిరోహించాలని కోరారు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏజి.శంకర్, లైసెన్ ఆఫీసర్ ఖాదరేంద్రబాబు, పాఠశాల అధ్యపాక సిబ్బంది, విద్యార్థులు, సియస్ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా ప్రధానం దానికి తోడ్పాటును అందించాలి

- జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 29(తెలుగు వెలుగు):** దేవుడు మనకిచ్చిన దాన్ని సాటి మానవులకు సహాయం చేయడం వల్ల కలిగే మానసిక ఆనందం అనంతమైనదని జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని బూడిదగడ్డలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారికి నెల రోజులకు సరిపడా బిస్కెట్లు పండ్లు అల్పాహారంగా గౌరి శంకర్ వారి కుటుంబ సభ్యులు సహకారంతో బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో మంచి చెడుల విచక్షణ చూపే విద్యా దానం మిన్న అని పేర్కొన్నారు. సమాజంలోని పెద్దలు పేద విద్యార్థుల చదువుకు సహకరించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధురవాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందచేసి వారి చదువుకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు భరత్ సందీప్ కాంతి రేఖ ఉపాధ్యాయులు దస్తగిరి బాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సంగమేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి,అనుపమ దంపతులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 29:** నారాయణఖేడ్ నియోజకవర్గంమనుర్ మండల పరిధిలోని బొరంచ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ సంగమేశ్వర దేవస్థానంలో ఈరోజు మాఘ అమావాస్య నదీ పుణ్యస్నానాల కార్యక్రమంలో పాల్గొన్నా నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి, అనుపమ దంపతులు అనంతరం వారు స్వామివారికి గంగా హారతి మరియు ప్రత్యేక పూజలు హెూమ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి, అనుపమ దంపతులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు బోరంచ గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# మాదకద్రవ్యాల నిర్మూలనలో ఉన్నతాధికారులచే జిల్లాకు గుర్తింపు, రివార్డులతో సత్కారం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** డైల్-100 కాల్స్ కు త్వరితగతిన స్పందించి, మరిన్ని మెరుగైన సేవలను అందించడానికి 20- నూతన ట్యాబ్ లను, ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా 10- బ్రీత్ అనలైజర్స్, 5- కామెరాలు..అలవాటు పడిన, పాత నేరస్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలి..సైబర్ క్రైమ్ కేసులలో బాధితులు కోల్పోయిన డబ్బు త్వరగా రీఫండ్ అయ్యే విధంగా చూడాలి..మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన.. జిల్లా ఎస్పీ. శ్రీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్. మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా ఈ రోజు సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గుమ్మడిదల పోలీసు స్టేషన్ కు చెందిన ఆల్ప్రాజోలం కేసులో నిషేదిత ఆల్ప్రాజోలాన్ని తయారు చేస్తున్న ముఠాను పట్టుకొని, సుమారు రూ: 60 కోట్ల విలువగల ఆల్ప్రాజోలేతర ఆస్తులను గుర్తించినందుకు గాను సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖను తెలంగాణ రాష్ట్ర నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్/డిజి సందీప్ శాండిల్యా ఐపియస్ అభినందించారు. ఈ కేసు చేధనలో కీలకంగా వ్యవహరించిన అధికారులకు రివార్డులను అందించడం జరిగిందన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో మునుముందు మరిన్ని మంచి ఫలితాలు రాబట్టి డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. విపరీతంగా పెరిగిన డైల్ -100 కాల్స్ ద్వారా, ట్యాబ్ ల టెక్నికల్ సమస్యల వలన ఎదుర్కొంటున్న సమస్యను అదిగమించడానికి, డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించడానికి గాను అన్నీ పెట్రో కార్ లకు, ప్రధాన పోలీసు స్టేషన్ లకు 20- నూతన ట్యాబ్ లను అందించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా



డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లను నిర్వహించడానికి 10-బ్రీత్ అనలైజర్ కిట్లను, మరియు ట్రాఫిక్ రూల్స్ పాటించని వారికి నాన్-కాంటాక్ట్ గా ఫైన్ విధించడానికి గాను 5-హాండి కెమెరాలను అందించడం జరిగిందన్నారు. అనంతరం క్రైమ్ రివ్యులో భాగంగా పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్) లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆస్తి సంభందిత నేరాలకు సంబంధించి పాత నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. ఇన్స్పెక్టవర్స్ సర్కిల్ పరిధిలో ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేసుకొని, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న యన్.బి.డబ్ల్యూస్, మిస్సింగ్ కేసులను ఛేదించాలన్నారు. యన్.డి.పి.యస్. కేసులలో నేరస్తులపై హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయాలని, వాణిజ్య పరంగా 20 కిలోల బరువు కలిగిన గంజాయిని అక్రమ రవాణా చేసిన గంజాయి స్మగ్లర్ల ఆస్తులను కోర్టుకు అటాచ్ చేయాలని, అలవాటు పడిన నేరస్తులపై పిట్ యన్.డి.పి.యస్ యాక్ట్ కు సిఫార్సు చేయాలన్నారు. డ్రగ్ దుర్వినియోగం, ఆన్లైన్ మోసాల గురించి జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులు ఎవరైన గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అలవాటు పడిన నేరస్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలన్నారు. ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే 1930 లేదా యన్.సి.ఆర్.బి. పోర్టల్ నందు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్లను కలుపుతూ ఉండే లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం, రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలిగించే విధంగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లో లోపాలున్నట్లయితే నేషనల్ హైవే అథారిటీకి లేక రాయలని అన్నారు. ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనదారులతో మర్యాదగా మాట్లాడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు.ఎస్పీ ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, నారాయణ ఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, సైబర్ క్రైమ్ డియస్పి వేణు గోపాల్ రెడ్డి, యస్.బి. ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ కిరణ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్ట కాలనీలో పర్యటిస్తానని, అడ్డగుట్ట కాలనీలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తా...

● పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.దీనిపై ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ త్వరలోనే అడ్డగుట్ట కాలనీ లో పర్యటిస్తానని, అడ్డగుట్ట కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని అన్నారు. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలియచేసారు.అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట కాలనీ వాసులు సుబ్బారావు, సత్యనారాయణ రాజు, వేణు మనోహర్ రెడ్డి, శివాజీ బాబు, రంగరాజు, వేణు గోపాల్, శ్రీనివాస్ రాజు, ఉమపతి,వెంకటేశ్వరరావు, పరమేశ్వర్, విశ్వనాథ్ రాజు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పదకొండోవ రోజుకు చేరిన బీసీ రాజ్యాధికారం కోసం బీసీ ఆజాద్ సైకిల్ యాత్ర...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రాజ్యాధికారం కోసం బీసీ ఆజాద్ సైకిల్ యాత్ర ను మల్లన్న అధ్వర్యంలో జెండా ఊపి వర్ధన్నపేట నుండి స్టేషన్ ఘన్పూర్ వరకు పదకొండోవ రోజు యాత్ర ను ప్రారంభించారు.పదకోండోవ రోజు బీసీ రాజ్యాధికారం కోసం బీసీ ఆజాద్ సైకిల్ యాత్ర తీన్మార్ మల్లన్న అధ్వర్యంలో జెండా ఊపి ప్రారంభించిన గాదె ఇన్నేయ్య వర్ధన్నపేట నుండి స్టేషన్ ఘనపూర్ హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పటేల్ బిసి అజాద్ సైకిల్ యాత్ర కన్వీనర్ బత్తుల సిద్దేశ్వర పటేల్ అధ్యక్షతన కొనసాగుతుంది. మార్గమధ్యంలో జాఫర్ గడ్ వద్ద బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరి సోదరులను ఫిబ్రవరి 2న జరిగే బీసీ రాజకీయ యుద్ధం సభకు హాజరు కావాలని పిలుపునిస్తూ ఈరోజుకి 310కిలోమిటర్లు సాగిన సైకిల్ యాత్ర కార్యక్రమం లో చామర్తి కూమార్ అంబేద్కర్ ఆజాద్ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి ప్రచార కార్యదర్శి కుంటి విజయకుమార్ హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు భత్తుల రామ్ నర్సయ్య పటెల్ బి ఆర్ పి ఎఫ్ అధ్యక్షుడు కొట్లా వాసుదేవ్ ఇంచార్జి తీన్మార్ మల్లన్న టీం మాదాం నరేష్ యాదవ్ కలకొట బాబుపిట్టల వెంకటేష్ ముదిరాజ్ విష్ణు వర్ధన్ రవి జహంగీర్ ముదిరాజ్ తోడెటి సుధాకర్ ముదిరాజ్ చెరిపెల్లి సునీల్ మాదిగ తీన్మార్ మల్లన్న టీం బరుపట్ల రవిబ్రందం కొయెడ రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## కూకట్పల్లి జంట సర్కిళ్ల డిసిలపై జర్నలిస్టుల ఆగ్రహం...

●జర్నలిస్టుల బూచితో వసూళ్ళకు పాల్పడుతున్న టౌన్ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి... ●బదనాం చేస్తే ధర్న చేస్తాం హెచ్చరించిన కూకట్పల్లి ప్రెస్క్లబ్





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** విలేకరులను బూచిగా చూపిస్తు ఇళ్ళ నిర్మాణదారులను టౌన్ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ప్రెస్క్లబ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కూకట్పల్లి, మూసాపేట జంట సర్కిల్ డిప్యూటీ కమిషనర్లను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ జర్నలిస్టులు మాట్లాడుతూ టౌన్ప్లానింగ్ అధికారులు, సిబ్బంది వ్యవహారశైలితో సమాజంలో జర్నలిస్టుల విలువలు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలేకరులకు డబ్బులు ఇవ్వాలంటూ నిర్మాణదారుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూళ్ళకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో రాతలు రాయించి వాటిని విలేకరులు రాస్తున్నారంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టౌన్ప్లానింగ్ సిబ్బంది, అధికారులే వారి అవసరాల కోసం సోషల్ మీడియాలో ఉన్నవారిని విలేకరులుగా ప్రచారం చేస్తున్నారని డిసిల దృష్టికి తీసుకువచ్చారు. భవనాల వద్ద డబ్బులు ముడితే ఒక విధంగా ముట్టకపోతే మరోలా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. విలేకరులకు డబ్బులు పంచుతున్నామని చెప్పుకుతిరుగుతున్న టౌన్ప్లానింగ్ అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని మూసాపేట డిసి గంగాధర్ను డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారం చేస్తున్నవారిపై తగిన చర్యలు తీసుకోకపోతే సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని హెచ్చరించారు. కూకట్పల్లి సర్కిల్ టౌన్ప్లానింగ్లో ఉన్న అవినీతి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఉపకమిషనర్ వంశీకృష్ణకు సూచించారు. ఈ సందర్భంగా డిసిలు వంశీకృష్ణ, గంగాధర్లు మాట్లాడుతూ ఆయా విషయాలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, రాష్ట్ర నాయకులు ఆర్ కె దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎంఏ కరీం, జర్నలిస్టు సంఘం నాయకులు మాణిక్యరెడ్డి, గంగరాజు, సదా మహేశ్, శ్రీనివాస్యాదవ్, చంద్ర, భాస్కర్ చారి, పవన్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సినీనటి అపూర్వ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో:** చొల్లంగిఅమావాస్య పురస్కరించుకుని అనపర్తి మండలం రామవరంలో గల శ్రీశ్రీశ్రీ బాపనమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల అమావాస్య రోజున శ్రీ బాపనమ్మ తల్లి ఆలయంలో నిర్వహించే పూజలో పాల్గొంటే కుటుంబం సుఖం శాంతులతో పాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.వేద రాజు శ్రీరామ్ పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఈనెల చొల్లంగిఅమావాస్య సందర్భంగా పూజలు నిర్వహించగా పూజలో ప్రముఖ సినీనటి అపూర్వ కుమార్తె ప్రజ్ఞ,నల్లమిల్లి బుచ్చిరెడ్డి,సబ్బెళ్ళ సూర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఖేడ్ విద్యార్థులు ఎంపిక



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 29:** రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడా పోటీలకు నారాయణఖేడ్ మండలం చాప్టా కే విద్యార్థులు ఎంపికయ్యారు. రగ్బీ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి సెలక్షన్లో చాప్టా (కె) పాఠశాలకు చెందిన ఆరుగురు అమ్మాయిలు, ఆరుగురు అబ్బాయిలు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం సిహెచ్ నర్సింలు, పీడీ మారుతి తెలిపారు. దీంతో విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, తోటి మిత్రులు అభినందించారు.

## ఎల్ఓసి చెక్కును అందించిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ 29:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో ఈరోజు నిజాంపేట్ మండల పరిధిలోని రాంరెడ్డిపేట్ గ్రామానికి చెందిన గులా.దత్తుకి రోడ్డు ప్రమాదం జరిగి నిమ్స్ హాస్పిటల్ లో అడ్మిట్ అయినందున వారికి అత్యవసర ఆరోగ్య చికిత్స ఖర్చుల నిమిత్తం ఎల్ఓసి 6.00000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు పుట్టీ భూమేష్ తదితరులు పాల్గొన్నారు

## సిఎం చంద్రబాబు జిల్లా పర్యటన రద్దు - ఆన్నమయ్య జిల్లాకు మార్పు : కలెక్టర్ ప్రశాంతి



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో :** ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకి చెందిన గ్రాడ్యుయేట్ శాసన మండలి ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో మార్పులు జరిగాయి. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ తో తూర్పు గోదావరి జిల్లాలో ఫిబ్రవరి 1 వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన అన్నమయ్య జిల్లా కు మార్చడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పూర్వపు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో తక్షణం ఎన్నికల నియామవళి అమలులోకి రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## మెడికల్ కార్డుల దరఖాస్తుకు గడువు పెంపు..

**రామగిరి,తెలుగు - వెలుగు,** సింగరేణి సంస్థలో వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు వైద్య సేవలు పొందేందుకు ఏర్పాటు చేసినటువంటి కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం క్రింద సభ్యత్వం పొందుటకు 2025 మార్చి,31 వ తేదీలోగా సంబంధిత గని లేదా విభాగంలో సంప్రదించి దరఖాస్తు అందజేయాల్సిందిగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు కోరారు.ఈ స్కీం క్రింద సభ్యత్వం కొరకు 60,000 రూపాయలు చెల్లించవలెనని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసిన చైర్మన్ ఎర్ర ప్రియాంక - పులి అనిల్





**హనుమకొండ,జనవరి 29(తెలుగు వెలుగు):** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బుధవారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎర్ర ప్రియాంక - పులి అనిల్ నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకొని, వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుని మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు చైర్మన్ ఎర్ర ప్రియాంక - పులి అనిల్ కు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే శ్రీహరిని కలిసిన జిడబ్ల్యుఎంసి డిప్యుటీ కమిషనర్ కృష్ణారెడ్డి



**హనుమకొండ, జనవరి 29(తెలుగు వెలుగు):** హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని గ్రేటర్ వరంగల్ డిప్యూటీ కమిషనర్, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ కృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ మొట్ట మొదటి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. కృష్ణారెడ్డికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి సహకారంతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు.

## బీఆర్ఎస్ కార్పొరేటర్లతో ప్రత్యేక సమావేశం



**హనుమకొండ, జనవరి 29(తెలుగు వెలుగు):**గ్రేటర్ వరంగల్ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో బుధవారం బాల సముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కి చెందిన కార్పొరేటర్లతో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సైతం హాజరయ్యారు. అదే విధంగా డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కౌన్సిల్లో చర్చించాల్సిన తీరుపై కార్పొరేటర్లకు దిశా నిర్దేశం చేశారు.

## రోడ్డు భద్రతా మాసోత్సవం

### - సీఐ సాయి రమణ, ఎస్ఐ రఘుపతి

**ఖానాపురం, జనవరి 29(తెలుగు వెలుగు):** ఖానాపురం మండలకేంద్రంలో జాతీయ రహదారి పై రోడ్డు భద్రతా మాసోత్సవం లో భాగంగా సీఐ దుగ్గొండి, సాయి రమణ, ఖానాపూర్ ఎస్ ఐ రఘుపతి, ప్రొబేషనరీ ఎస్ఐ హేమలత ల ఆధ్వర్యంలో, స్కూల్ బస్ డ్రైవర్ లకు, టూ వీలర్ రైడర్స్ కు ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.



# సంప్రదాయ పంటల నుండి కంగ్టి మండల పరిధిలోని నాగూర్ కే రైతు చియా వైపు

- రైతులు చియా సాగు వైపు ఆకర్షితులు
- ప్రభుత్వ మద్దతు అవసరం
- తక్కువ ఖర్చుతో అధిక లాభం





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 29:** సంగారెడ్డి జిల్లా, కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన కంగ్టి మండల రైతులు సంప్రదాయ పంటల స్థానంలో చియా సాగు వైపు అడుగుపెడుతున్నారు. పొరుగునే ఉన్న కర్ణాటక రైతుల విజయాలను చూసి ఆకర్షితులై, చియా పంటకు మార్కెట్ లో డిమాండ్ వల్ల చియా సాగు చేస్తున్నట్లు రైతులు వెల్లడించారు. చియా పంట విత్తనాలు పోషక విలువలతో సమృద్ధిగా ఉండటమే కాకుండా, పంట సాగులో పెద్ద ఎత్తున నీటి అవసరం లేకుండా, అడవి పందుల బెడద లేకపోవడంతో రైతులకు రైతులు చియా సాగు వైపు మక్కువ చూపుతున్నారు. తక్కువ సమయం, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందగలగడం రైతులను మరింత ఈ పంట చేసేందుకే ఉత్సవం చూపిస్తున్నారు.**రైతు విజయాలు, రైతుల మాటల్లో** గత రెండు సంవత్సరాలుగా నాగూర్-కే గ్రామానికి చెందిన రైతు సంజు పాటిల్, కుసుమ, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలను వదిలి చియా సాగు ప్రారంభించారు. మొదటి ఏడాదే మంచి ఫలితాలు రావడంతో, రెండవ సారి కూడా సాగు కొనసాగించారు. "90 రోజుల్లో పంట సిద్ధమవుతుంది. 5-7 క్వింటాళ్ల దిగుబడిని పొందుతున్నాం," అని ఆయన తెలిపారు. ఈ పంటను బీదర్ మార్కెట్లో వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు.**ప్రభుత్వ మద్దతు అవసరం** రైతుల మధ్య చియా పంటపై పెరుగుతున్న ఆసక్తి ఉన్నప్పటికీ, రైతులకు సరైన విత్తనాల సరఫరా లేకపోవడం, కొనుగోలు మద్దతు లభించకపోవడం పెద్ద సమస్యగా మారింది. "ప్రభుత్వం విత్తనాల సరఫరాలో మద్దతు అందిస్తే, మరింత మంది రైతులు ఈ పంట వైపు చేరుతారు," అని సంజు పాటిల్ పేర్కొన్నారు.**చియా సాగు: తక్కువ ఖర్చుతో అధిక లాభం** ఇది ఒక ప్రత్యేకతగా నిలుస్తోంది, ఎందుకంటే చియా పంటకు వారానికి ఒక్కసారి మాత్రమే నీరు అందించడం సరిపోతుంది. పంటకు పెద్దగా చీడపీడలు ఉండవు, కాబట్టి రైతులకు ఈ పంట తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు అందిస్తోంది. ఇది రైతుల జీవితాల్లో శ్రేయస్సు తీసుకురావచ్చు.**రైతుల భవిష్యత్తు మార్గం** సంగారెడ్డి జిల్లాలోని రైతులు చేస్తున్న ఈ చియా సాగు ప్రయోగం, భవిష్యత్తులో తెలంగాణలో మరింత మంది రైతులకు ఆదాయాన్ని పెంచే అవకాశం కలిగించే పథకంగా నిలవవచ్చు. చియా పంట సాగులో తగిన విధానాలు అమలుచేస్తే, తెలంగాణలో రైతుల ఆదాయం పెంచడం పూర్తిగా సాధ్యమే. "సరైన సాంకేతిక మార్గదర్శనం, కొనుగోలు మద్దతు, మార్కెట్ లింకేజెస్ కల్పిస్తే చియా సాగు తెలంగాణ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకురాగలదు," అని రైతు సంఘాల నాయకులు అభిప్రాయ పడుతున్నారు.**ఇతర పంటల సాగు.. రైతు బాగు** సంతోష్, ఏఈవో నాగూర్ (కె), కంగ్టి ఇతర పంటలపై దృష్టి సారించాలి.. సంప్రదాయ పంటలైన మొక్కజొన్న, జొన్న, కుసుమ, వరి పంటకు బదులు ఇతరవంటలపై రైతులు దృష్టి సారించాల్సిన అవసర ముంది. ఎందుకంటే సంప్రదాయ పంటలకు పెట్టుబడితో పాటు నీటివనరులు అధికం కావాలి, చియా పంటకు రెండు మూడు సార్లు నీటిని తడిపితే 3 నెలల్లోపు పంట చేతికొస్తుంది. మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. పంట కోసిన తర్వాత ఎప్పుడు అయిన అమ్ముకోవచ్చు. రైతులకు నేరుగా చియా పంట సాగు చేసిన పొలానికి వెళ్లి చూపిస్తూ చియా పంటలపై అవగాహన కల్పిస్తున్నాము అని అన్నారు

# హర హర మహాదేవ...

- కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు
- పుష్కరిణిలో మౌని అమావాస్య స్నానాలు






**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పుల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయంలో బుధ వారం మౌని అమావాస్య సం దర్భంగా భక్తులు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తారు. మౌని అమావాస్య గుండంలో భక్తులు స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండే పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారికి భారీ సంఖ్యలో హాజరైన భక్తులతో పరిసరాలు ఆధ్యాత్మిక శోభనీ సంతరించుకున్నాయి. ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రంతో ఆలయం మారుమోగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ అధికారులు పోలీసులు భక్తులకు ఏర్పాటు చేశారు. కిష్టప్ప గారి సంగమేశ్వర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.. అడిషనల్ డిఎస్పి ఎస్ మహేందర్ కొప్పుల్ సంగమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు

# పులి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి...

- పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష పోటీ చేస్తున్న చెట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి సంక్షేమ సంఘం ఎన్నికలు ఫిబ్రవరి 7వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగునని పాపి రెడ్డి నగర్ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఒకసారి ప్రధాన కార్యదర్శిగా మంచి మెజారిటీతో గెలిపించారని,గత ఎన్నికల్లో అధ్యక్షునిగా గెలుపు దిశగా వెళ్లి స్వల్ప మెజారిటీతో గెలవలేదని,ఈసారి జరగబోయే ఎన్నికల్లో పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మీ అందరి ఇంటి యజమానుల ఆశీస్సులతో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుకున్నారు.తను పదవిలో ఉన్న లేకున్నా ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటూ పాపిరెడ్డి నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే, కార్పొరేటర్ సహాయ సహకారలతో బస్తీ అభివృద్ధితో పాటు పలు ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందజేసేందుకు తన వంతు కృషి చేశానని ఇంకా మునుముందు మీ ఇంటి యజమానుల ఆశీస్సులతో ఇంకా సేవ చేసేలా నన్ను ఆశీర్వదిస్తారని మంచి భారీ మెజారిటీతో గెలిపించాలని పాపిరెడ్డి నగర్ యజమానులను కోరుకుంటున్నానని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఏడో తారీఖు నాడు శ్రీ నల్ల పోచమ్మ ఆలయం రోడ్ నెంబర్ 9లో జరగబోయే ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్ ఒకటి (1) పులి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో విజయం ఇవ్వాలని శ్రీధర్ రెడ్డి కోరారు.

# ఆశ్రమ గురుకుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ పాటిల్





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (తెలుగు వెలుగు):**గిరిజన బాలుర గురుకుల పాఠశాల వసతి గృహమును జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న ఆహారం సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. మంచినీటి ట్యాపులు లీకేజ్ నీకు గమనించిన కలెక్టర్ స్వయంగా టాప్ ను బిగించారు. డైనింగ్ హాల్ క్లాస్ రూమ్లు పరిసరాలు స్టోర్స్ వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. కిచెన్ షెడ్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారిని విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న అన్నం పరిశీలించారు. వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భోజనం వండటానికి ముందే ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని నాసిరకం నాణ్యతాలేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చదువు కొనసాగించేలా అనుకూల పరిస్థితులు కల్పించాలని అధికారులు ఆదేశించారు. వసతి గృహం పాఠశాలలో విద్యార్థులకు కావలసిన ఏర్పాట్లు వసతులు నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట పాఠశాల హెడ్మాస్టర్ బద్రు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 29:** నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండలం ర్యాలమడుగు గ్రామానికి చెందిన రమేష్ కుమారుడు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్న మాణిక్ రెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, నాయకులు బంగారు రాజు,నేనవత్ రమేష్, రాజు, వీరమని, బైరి పోచయ్య, అంబయ్య, గడ్డం సాయిలు, రాములు, భారతి, హన్మయ్య, నాగయ్య, లక్ష్మయ్య, పెంటయ్య తదితరులు ఉన్నారు.



# సౌకర్యాలపై విజ్ఞప్తులు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలుగు వెలుగు):** సింగరేణి కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల కార్మికుల సౌకర్యాలపై బుధవారం సింగరేణి కార్పొరేట్ కార్యాలయము నందు నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం జరిగింది. సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియా పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమస్యల గురించి జనరల్ మేనేజర్(ఐఆర్ అండ్ పిఎం) కవితా నాయుడు అధ్యక్షతన గుర్తింపు కార్మిక సంఘం(ఏఐటియూసి) నాయకులతో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈ క్రింది అంశాలపై చర్చించారు. కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రి లోని క్యాజువాలిటీ నందు ఈసిజి మానిటర్ ప్రతి వార్డులో స్టాఫ్ నర్సుల కొరకు వాష్ రూమ్‌లు ఏసి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. భద్రతా సిబ్బందికి నాణ్యమైన యూనిఫాం క్లాత్ షూలు రెయిన్ కోట్‌లు తాగునీటి సౌకర్యం సరఫరా చేయాలని పేర్కొన్నారు. సెంట్రల్ వర్క్‌షాప్ సెంట్రల్ ఆటో వర్క్‌షాప్ మెయిన్ హాస్పిటల్ సెక్యూరిటీ పోస్టుల వద్ద లైటింగ్ ఫ్యాన్లు కుర్చీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎక్స్ప్లోరేషన్ శాఖలో కొత్తగా నిర్మించిన షెడ్లలో ఫ్యాన్లు లైటింగ్ సౌకర్యాన్ని అందించడం ఎక్స్ప్లోరేషన్ సిబ్బందికి వాషింగ్ అలవెన్స్



చెల్లించాలన్నారు.కొత్తగూడెం రైటర్స్ బస్తీ లో కొత్తగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ నందు కిచెన్ డైనింగ్ షెడ్ ఏర్పాటు చేయాలని ప్రింటింగ్ ప్రెస్‌ను బలోపేతం చేయడం కొరకు మ్యాన్ పవర్ తో పాటు అత్యాధునిక యంత్రాలు ఏర్పాటు చేయాలన్నారు. మెయిన్ వర్క్‌షాప్ సెంట్రల్ వర్క్‌షాప్‌లో పూర్తి స్థాయి లో ఛార్జ్‌హ్యాండ్‌లను(మెకానికల్ ఎలక్ట్రికల్) పోస్ట్ కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ వ్యక్తిగత పనులపై పై వచ్చే ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులు ఉండుటకు వసతి ఏర్పాటు చేయాలన్నారు. ఎగ్జిక్యూటివ్‌లతో సమానంగా ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు పెట్రోల్ డీజిల్ కోటాను పెంచాలన్నారు. వైద్యుల సిఫార్సుతో సంబంధం లేకుండా కార్మికుల అవసరాలకు అనుగుణంగా వర్క్‌మెన్ క్వార్టర్స్‌లో వెస్ట్రన్ కమోడ్‌లను ఏర్పాటు చేయాలని సివిల్ డిపార్ట్మెంట్ పని సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి సివిల్ సివిక్ పనుల వద్ద తగినంత సూపర్వైజర్ సిబ్బందిని నియమించాలని ౼బు క్యాంప్ బర్మా క్యాంప్ మెయిన్ హాస్పిటల్ ఏరియా రైటర్స్ బస్తీ కార్మికుల కాలనీలలో కోతుల బెడద నిర్మూలించటానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పైన పేర్కొన్న పది అంశాలపై సుధీర్ఘముగా సమీక్షించి సంస్థ పరిధిలో ఉన్న మేరకు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని జనరల్ మేనేజర్(ఐఆర్ అండ్ పిఎం) కవితా నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్(ఐఆర్ అండ్ పిఎం)కవితా నాయుడు, గుర్తింపు సంఘం(ఏఐటియూసి)సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకట్, బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, జిఎం(డబల్యూఎస్ అండ్ ఈఎం) ఫిజరాల్డ్ జేసురత్నం, సిఎంఓ పి.సుజాత, ఏజిఎం(ఐఈ) బొజ్జ రవి, ఏజిఎం(మెయిన్ వర్క్ షాప్) పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్)ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) బి.రాజ గోపాల్, డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్, డిజిఎం(స్టోర్స్)వి.రామ కృష్ణ, డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, ఎస్ఈ(ఐఈ)వై.శంకర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సైన్, ఏఐటియూసి కార్పొరేట్ ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ రాము, ఇతర సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్.ఎఫ్.ఎచ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**బయ్యారం,జనవరి 29,(తెలుగు వెలుగు):** మండలంలో కొత్తగూడెం పంచాయతీ పరిధి మండల ప్రాథమికోన్నత పాఠశాల నందు బుధవారం నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మిషన్ మోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను సీఐ రవి కుమార్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని సూచించారు. ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు చిరంజీవి,ఎస్సై తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేవీ సైనికునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ, జనవరి 29,(తెలుగు వెలుగు):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధి లోని హసన్పర్తి గ్రామానికి చెందిన ఆకుల వంశీకృష్ణ (ఇండియన్ కోస్ట్ గార్డ్ ) నేవీ సైనికుడిగా పనిచేస్తూ గుజరాత్ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి వంశీకృష్ణ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, నేవీ అధికారులు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి

**• పీఎం కూసుమ్ పథకం లో సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు అనువైన భూములు గుర్తించాలి • వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా తగిన చర్యలు చేపట్టాలి • క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరమైన మొక్కలను నాటాలి • జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (తెలుగు వెలుగు):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు ఎంపీడీవోలు ఎంపీవోలు సంబంధిత అధికారులతో సంక్షేమ పథకాల అమలు పీఎం కూసుమ్ పథకం వేసవిలో నీటి కొరత రాకుండా తీసుకోవాల్సిన చర్యలు ప్లాంటేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల దరఖాస్తుల ఆన్లైన్ లో ఇంకా నమోదు పూర్తి కానటువంటి గ్రామాల దరఖాస్తులను గురువారం లోగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. చర్ల 23, దుమ్ముగూడెం 23, అశ్వాపురం 3, మణుగూరులో 7, బూర్గంపాడులో 1 దరఖాస్తులు ఆన్లైన్ చేయవలసి ఉందని వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో కొత్తగా వచ్చిన 3403 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉపాధి హామీ పథకంలో 20 రోజుల పని దినాల కంటే ఎక్కువ ఉన్నవారిని గుర్తించాలన్నారు. ఈ దరఖాస్తులను ఈనెల 31లోపు పరిశీలించి నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా తప్పుగా బ్యాంక్ అకౌంట్ లో నమోదైనటువంటి 29 దరఖాస్తులను వెంటనే సరైన బ్యాంక్ అకౌంట్ నెంబర్లను నమోదు చేయాలని ఆదేశించారు.కొత్త రేషన్ కార్డులకు గ్రామ సభలు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా వివరాలను అందించాలని తెలిపారు. ఆ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా అర్హులకు డిజిటల్ రేషన్ కార్డ్ మంజూరు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క దరఖాస్తును క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పీఎం కూసుమ్ పథకం అమలులో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రతి మండలంలో సబ్ స్టేషన్ వివరాలను తాసిల్దారులకు తెలియజేయడం ద్వారా వారు ఆ సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని పీఎం కూసుమ్ పథకం క్రింద సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ స్థాపన చేయడం వలన 90 శాతం సబ్సిడీ వస్తుందని కలెక్టర్ తెలిపారు. 3 కోట్ల పెట్టుబడిలో 90 శాతం రాయితీ వస్తుందని తెలిపారు. సోలార్ ప్లాంట్ నిర్వహణ ద్వారా సంవత్సరానికి 50 లక్షల ఆదాయం మహిళా సమాఖ్యకు వస్తుందని తెలిపారు. ఏపీవోలు ఆసక్తి గల మహిళా సమాఖ్య సంఘాలను గుర్తించాలని తెలిపారు. ప్రతి మండలంలో ఒక సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పవర్ ప్లాంట్ స్థాపనకు మన జిల్లాకు 150 ఎకరాల లక్ష్యం ఇచ్చిందని తెలిపారు. వేసవిలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పంచాయతీ అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి లభ్యత నీటి సరఫరాలో సమస్యలను గుర్తించి పది రోజుల్లోగా సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. గుత్తి కోయిల అవాసాలను, గిరిజన గూడెంలను ప్రత్యేకంగా గుర్తించడం ద్వారా వారికి త్రాగునీటి కొరత రాకుండా సోలార్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.హరితహారంలో నాటే మొక్కలు ప్లాంటేషన్ లక్ష్యాలు సాధించిన ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా కలెక్టర్ క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడేటటువంటి మొక్కల ప్లాంటేషన్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్ప ముష్టి గింజలు తంగేడు మునగ సుబాబులు సిస్సు టకోమో మందారం తదితర మొక్కలను నాటడం ద్వారా గిరిజనులకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్లాంటేషన్ లో ఎదిగిన మొక్కలను వెంటనే అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో నాటాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పిడి హౌసింగ్ శంకర్, జిఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, ఎల్ డి ఎం రామిరెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, సెర్ప్ పిడి నీలేష్, అడిషనల్ డిఆర్డిఓ రవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర లింగాల దేవాలయంలో వైభవంగా మౌని అమావాస్య వేడుకలు



**జగిత్యాల,జనవరి 29,(తెలుగు వెలుగు):** జగిత్యాల పట్టణ సమీపంలోని, ధర్మపురి రోడ్డులో ఈ ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా వెయ్యి లింగాలతో నిర్మాణమైన సహస్ర లింగాల దేవాలయంలో అంగరంగ వైభవంగా మౌని అమావాస్య వేడుకలు జరిగాయి. అందులో భాగంగా వెయ్యి మంది మాతలు వెయ్యి లింగాలకు అభిషేకాలు జరిపారు. ఉదయం 8 గంటల నుంచి చుట్టుపక్కల ప్రాంతాల దారులన్నీ స హస్ర లింగాల దేవాలయం వైపే నడిచాయి. అభిషేకాల అనంతరం, రెండు వేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈనాటి కార్యక్రమంలో నిర్వాహకులు ఊటూరి అశోక్ బాబు, రమాదేవి దంపతులు. అనంతుల లవ కుమార్, రజిని దంపతులు, ఆలయ ఫౌండర్ చైర్మన్ నలమాసు గంగాధర్, ఆలయ ట్రస్ట్ సభ్యులు, మరియు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు మాతలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు, వేల గొంతుకల మహాజనసభను విజయవంతం చేయండి

**హనుమకొండ, జనవరి 29,(తెలుగు వెలుగు):** హైదరాబాదు లో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు, వేల గొంతుల మహాజనసభ కు, ప్రతి బహుజన నాయకుడు, కార్మికులు, కర్షకులు, నాయకులు డప్పు చప్పుళ్ల తో తరలిరావాలని అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం కన్వీనర్ బొడ్డు దేవయ్య, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసుల మనోహర్ పిలుపునిచ్చారు. బుధవారం కాజీపేట పట్టణ అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేల గొంతులు ఫిబ్రవరి 7 న జరిగే చలో హైదరాబాదు కార్యక్రమానికి మద్దతుగా 47 వ డివిజన్ డీజిల్ కాలనీ బాపూజీ నగర్ భవాని నగర్ బాలాజీ నగర్ కాలనీలలో ప్రచారం చేస్తూ డిజిల్ కాలనీ చౌరస్తా రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ స్థలంలో సమావేశం ఏర్పాటు చేసి పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7 తారీఖున ప్రతి మాదిగ బిడ్డ సంకకు డప్పు వేసుకొని సమావేశానికి హాజరు కావలసినదిగా పిలుపునివ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం కన్వీనర్ బొడ్డు దేవయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ హాజరై మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం మన జాతి కోసం 30 సంవత్సరాలు పోరాడి అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ద్వారా మనకు హక్కులు సంపాదించి పెట్టినాడు ఆయన సంపాదించిన హక్కులను షెడ్యూల్డ్ కులాలలోని 59 కులాలు జనాభా ప్రాతిపదికన వారి వాటాలు పంచుకోవాలని, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినది దానికి



అనుగుణంగానే ఈ రాష్ట్ర ప్రభుత్వము అమలు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 47 వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయకుమార్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు వెలవడగానే మన ముఖ్యమంత్రి నిండు శాసనసభలో వర్గీకరణను అమలు చేస్తానని వాగ్దానం చేసినారు కానీ కొన్ని అనివార్య కారణాల వలన అమలు చేయలేకపోయినారు ఇప్పటికైనా ఫిబ్రవరి 7వ తారీకు లోపు తప్పకుండా చేస్తాడని నమ్మకము ఉన్నది మాదిగల మీద మన ముఖ్యమంత్రికి అమితమైన ప్రేమ ఆయన రాజకీయ జీవితానికి పునాది మాదిగలే అని చాలా సార్లు బహిరంగంగా తెలిపినాడు తప్పకుండా వర్గీకరణ చేస్తాడు ఆయనకు అన్ని విధాలుగా మాదిగ జాతి తోడు నీడగా ఉండాలని తెలిపినారు ఇంకా ఈ కార్యక్రమంలో అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం కో కన్వీనర్ రామగిరి శ్రీనివాస్ మేకల మల్లికార్జున్ మాచర్ల శేఖర్ కొంద్ర తిరుపతి కాంపెల్లి లక్ష్మణ్ సిరిపాక కుమారస్వామి కాలేశ్వరం వంశీ నందిపాక శంకర్ పొడి శెట్టి జార్జి బిర్రు ఏకాంబరం పోలిమేర గోపి బట్టు సమోధర్ జన్ను పృద్వి జేరిపోతుల బాబు మరియు అరుణోదయ కళామండలి సభ్యులు బొడ్డు కుమారస్వామి బి కే బృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం డివిజన్ మొత్తం అంబేద్కర్ జగ్జీవన్ రామ్ పద్మశ్రీ మందకృష్ణ పేరుతో పాటలు పాడుతూ జనాన్ని ఉత్తేజ పరచడం జరిగినది. ఏడవ తారీఖు ఫిబ్రవరి మాదిగ బిడ్డలందరూ హైదరాబాదుకు తరలిరావాలని మరో మారు పిలుపునిచ్చారు.

## ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాల అవస్థాపన సౌకర్యాలు

**జగిత్యాల,జనవరి 29,(తెలుగు వెలుగు):** శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపక బృందం జగిత్యాల లోని స్థానిక వాణి జూనియర్ కళాశాల లో మా డిగ్రీ కాలేజీ దర్శించండి మరియు చేరండి అనే నినాదానంతో విద్యార్థులకు కళాశాలలో ఉన్న వసతులు మరియు ఫ్యాకల్టీ గురించి వివరించారు. ప్రతి విభాగం టాపర్ కు ప్రతి ఏటా 50,000 నగదు అవార్డు కాసుగంటి ట్రస్ట్ వారు వితరణ చేయనున్నారు. లెఫ్టినెంట్ పి. రాజు జువాలజీ విభాగం, డా.సాయి మధుకర్ రసాయన శాస్త్ర విభాగం, కొక్కుల సురేందర్ లైబ్రేరియన్, కందుకూరు శ్రీనివాస్ ఎకనామిక్స్ విభాగం, పి శ్రీనివాస్ చరిత్ర విభాగం వారు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ నేతల చేరిక

**హనుమకొండ,జనవరి 29,(తెలుగు వెలుగు):** హన్మకొండ క్యాంప్ ఆఫీస్ లో గ్రేటర్ వరంగల్ హన్మకొండ 59 వ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ కి చెందిన యూత్ నాయకులు జిల్లా మీడియా ఐటి సెల్ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరుతున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకలారం ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తోందని , ఇది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేని పోనీ కుంతీ సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ , బిజేపి పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేర్రిన వారిలో 59 వ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ మహమ్మద్ వసీం, ఖాలిద్, హుసేన్, యాదగిరి రాజు తదితరులు ఉన్నారు. మహమ్మద్ అంకుష్ కౌటిల్ రెడ్డి, రాప్రసేడ్, నల్ల సత్యనారాయణ, పల్లకొండ సతీష్, కోన శ్రీకర్ పాల్గొన్నారు.

## వరంగల్ మహా నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు





**హనుమకొండ,జనవరి 29,(తెలుగు వెలుగు):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కి సంతాపం తెలిపారు. అనంతరం సర్వసభ సమావేశంలో మేయర్ ప్రవేశపెట్టిన పలు బిల్లులకు ఆమోదం తెలిపారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 13 డివిజన్ల పరిధిలో లోని విలీన గ్రామాలలో సీసీ రోడ్లు ,డ్రైనేజీల కోసం నిధులు కేటాయించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

### - లంబాడీల ఐక్యవేదిక

**బయ్యారం,జనవరి 29,(తెలుగు వెలుగు):** మండల కేంద్రంలో లంబాడి కుల సంఘాల ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15వ తేదిన 286వ, జయంతి వేడుకలకు జరుపుకోవాలని సేవాలాల్ సేన లంబాడీల ఐక్యవేదిక , ఎల్.హెచ్.పి.ఎస్,నంగారాభేరి కుల సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని,గతంలో అధికారికంగా ఎలా జరిపేదో ఈనాడు కూడా అలానే అధికారికంగా జయంతి వేడుకలు జరపాలని,నిధులు ప్రకటించాలని సి.యం రేవంత్ రెడ్డిని లంబాడి సంఘాల ఐక్య వేదిక కోరింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ధరావత్ నాగు నాయక్, రాజేష్,జగన్,శ్రీను,వీరన్న, సునీల్,గోపాల్,రేవంత్, గోపాల్, ప్రసాద్, వెంకటేష్, కోటేష్,తదితరులు పాల్గొన్నారు.



## కాజీపేటలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం

### - ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు, వేల గొంతుకలు మహాజన సభను విజయవంతం చేయాలని పిలుపు



**హనుమకొండ, జనవరి 29,(తెలుగు వెలుగు):** కాజీపేట చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రేణిగుంట్ల మహేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ ముఖ్య అతిథులు గా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారు సురేంద్ర మాదిగ పాల్గొని మాదిగ జాతికి అత్యున్నతనం మైన పద్మశ్రీ అవార్డు మందకృష్ణ మాదిగకు దక్కడం ఆనందాయకమని, ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగకి శు భాకాంక్షలు తెలియజేశారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో సామాజిక రుగ్మతలపై పోరాటాలు చేసినందుకు గుర్తించి ఈ అవార్డు ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. అదే విధంగా ఫిబ్రవరి 7న లక్షలాది డప్పులు వేలాది గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మొట్టమొదట సుప్రీంకోర్టు తీర్పును అమలు పరుస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఫిబ్రవరి 7 లోపే తెలంగాణ రాష్ట్ర%శీ% లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని లేని పక్షంలో హైదరాబాద్ నగరం లక్షలాది డబ్బులతో వేలాది గొంతుకలతో మాదిగ దండోరా వేస్తామని మాట్లాడడం జరిగింది గౌరవ అతిథి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ మాదిగ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ ఎస్సీ వర్గీకరణ జరుగుతే మాదిగ జాతికి సామాజిక రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ రంగాలలో మాదిగల స్థానానికి ఎదుగుతారని పిలుపునిచ్చినారు.. మరొక కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ మాదిగ మాట్లాడుతూ.. మాదిగలకు రాజకీయ భవిష్యత్తు అత్యున్న స్థానంలో ఉంటామని సమాజంలో అరుదైన గౌరవం దక్కుతుందని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో పిల్లి కృష్ణ ఫర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మార్పీఎస్ కాజీపేట మండల నాయకులు రాజార క్రాంతి మాదిగ, మాతంగి కిరణ్ మాదిగ, మాచర్ల శేఖర్, సిరిపాక కుమారస్వామి మాదిగ, కాంగ్రెస్ నాయకులు కాంపల్లి లక్ష్మణ్, కాలేశ్వరం వంశీ, పొలిమేర గోపి, పొడిశెట్టి జార్జ్, బట్టు సమోదర్, బీర్రు ఏకాంబరం, అరుంధతి, మాదిగ కుల సంఘం కన్వీనర్ బొడ్డు దేవయ్య, కో-కన్వీనర్ రామగిరి శ్రీనివాస్, ఆర్గనైజర్ తిరుపతి, నందిపాక శంకర్, జన్ను పృథ్వి, జేరిపోతుల బాబు, పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఐఏఎస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ,ఆర్, బి వికాస్ రాజ్





**హనుమకొండ, జనవరి 29,(తెలుగు వెలుగు):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని బుధవారం వికాస్ రాజ్, ఐఏఎస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ,ఆర్, బి సందర్శించి, భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన వెంట వరంగల్ జిల్లా కలెక్టర్ శ సత్య శారదా దేవి, ఆర్, బి సీఈ, ఎస్ఈ తదితరులున్నారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ఈవో శేషు భారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింప జేశారు. పూజ అనంతరం ప్రముఖులకు అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వల్లినాయగం, అసిస్టెంట్ స్థపతి గణేష్ దేవస్థానమునకు విచ్చేసి దేవస్థానము నాలుగు వైపులా నిర్మించనున్న రాజగోపురాల ప్లాన్లు ఎస్టిమేట్లు పరిశీలించి కొలతలు తీసుకోవడం జరిగింది.

## స్మార్ట్ సిటీ పేరు మీద దోపిడీ చేసిన ఘనుడు సునీల్ రావు

### ● మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్...



**కరీంనగర్ టౌన్, జనవరి 29,(తెలుగు వెలుగు):** కరీంనగర్ పట్టణంలోని తారక హోటల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో 44వ డివిజన్ మాజీ కార్పరేటర్ మెండి చంద్రశేఖర్ మాజీ మేయర్ సునీల్ రావు పై మండిపడ్డారు, సునీల్ రావు ఆస్తులపై విచారణ చేయాలని నగరంలో 7కోట్లతో బంగ్లా ఎలా కట్టాడో తెలుపాలన్నారు, రేకుర్తిలో 20గుంటల స్థలం, అమెరికాలో భవనం ఎక్కడి నుండి వచ్చినాయి తెలుపలన్నారు, సునీల్ రావు మేయర్ గా ఉన్నపుడు మున్సిపల్ టాక్స్ లాగ మేయర్ టాక్స్ ఉండేది కానీ మన దగ్గర మాత్రం ( ఎం టాక్స్) అంటే మేయర్ టాక్స్ పెట్టిండు. మొదట అతనికి టాక్స్ కట్టిన తర్వాతనే కార్యాలయంలో టాక్స్ కట్టాలి. మీద భూకబ్జా కేసులు ఉంటే మేము తీసుకోబోమని చెప్పిన బండి సంజయ్, మాజీ మేయర్ తన సొంత మనుషులను ఏర్పాటు చేసుకొని రోజు పొద్దున్నే నాలుగు దిక్కుల తిప్పుతాడు ఎక్కడ ఎవరు ఇల్లు. అపార్ట్మెంట్ కట్టుకుంటున్నారు తెలుసుకొని (ఎం టాక్స్) మేయర్ టాక్స్ వసూలు చేసుకుని వస్తారు. ఈరోజు స్మార్ట్ సిటీ లో అవినీతి జరిగిందంటూ మాజీ మేయర్ రే స్వయంగా వెళ్లి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిండు. ఐదు సంవత్సరాలు మేయర్ ఉన్నప్పుడు ఎందుకు ఫిర్యాదు చెయ్యలే? దొంగే దొంగ అన్న విధంగా ఉంది ఇతనీ తీరు. స్మార్ట్ సిటీ పేరు మీద స్మార్ట్ గా దోపిడీ చేసిన ఘనత సునీల్ రావుదే. ఎస్ బి హెచ్ కాలనీ నుండి వచ్చే పెద్ద డ్రైనేజీ నీళ్లు మా దగ్గరి నుండి బొమ్మకలుకు పోతవి, మా డివిజన్ డ్రైనేజ్ ని స్మార్ట్ సిటీలో ఎందుకు పెట్టలేదు మేము టాక్స్ లు కట్టడం లేదా? బి ఆర్ ఎస్ నుండి వచ్చే మాజీ కార్పొరేటర్ల అసలు అవినీతి కొండ కబ్జాదారుడైన సునీల్ రావుకు కండువా కప్పి పార్టీలో చేర్చుకుంటివి. నేను బి ఆర్ ఎస్ లో ఉన్నప్పుడు సునీల్ రావు పై ప్రెస్ మీట్ పెట్టి అవినీతి బయట పెడతా అంటే పార్టీ పరువు పోతది అని గంగుల కమలాకర్ నన్ను ఆపిండు, లేకపోతే ఈయన బండారం అప్పుడే బయట పెట్టేవాడిని. మాజీ మేయర్ సునీల్ రావు నిన్ను జైలుకు పంపడం మాత్రం ఖాయం. నీ కుంభకోణాలన్నీ బయటకు తీసినం. నీవు మేయర్ కాక ముందు నీ ఆస్తులు ఎంత ఈరోజు నీ ఆస్తులు ఎంత బయట పెట్టు, ఏడు కోట్ల రూపాయల విలువైన అద్దాలమేడ కట్టుకున్నది ప్రజల సొమ్ముతో కాదా ఇదేకాక నగర ప్రజల రక్తం తాగి అమెరికాలో కూడా ఇల్లు కట్టుకుంటివి. ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క కార్పొరేటర్ కూడా ప్రజావాణి కి వెళ్లి ఫిర్యాదు చేయలేదు. ఇప్పుడు నీ మీద ఫిర్యాదులు చేయడానికి ప్రజావాణి ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారన్నారు.ఈ విలేకరుల సమావేశంలో నాయకులు ఆరిఫ్, పడిశెట్టి భూమయ్య, ఉమాపతి, రోళ్ళ సతీష్, అమీర్, కుర్ర పోచయ్య, బొబ్బిలి విక్టర్, రూపు రెడ్డి శ్రీనివాసరెడ్డి తదిరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు, వేల గొంతుకల మహాజనసభను విజయవంతం చేయండి



**హనుమకొండ, జనవరి 29,(తెలుగు వెలుగు):** హైదరాబాదు లో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు, వేల గొంతుల మహాజనసభ కు, ప్రతి బహుజన నాయకుడు, కార్మికులు, కర్షకులు, నాయకులు డప్పు చప్పుళ్ల తో తరలిరావాలని అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం కన్వీనర్ బొడ్డు దేవయ్య, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసుల మనోహర్ పిలుపునిచ్చారు. బుధవారం కాజీపేట పట్టణ అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేల గొంతులు ఫిబ్రవరి 7 న జరిగే చలో హైదరాబాదు కార్యక్రమానికి మద్దతుగా 47 వ డివిజన్ డీజిల్ కాలనీ బాపూజీ నగర్ భవాని నగర్ బాలాజీ నగర్ కాలనీలలో ప్రచారం చేస్తూ డిజిల్ కాలనీ చౌరస్తా రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ స్థలంలో సమావేశం ఏర్పాటు చేసి పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7 తారీఖున ప్రతి మాదిగ బిడ్డ సంకకు డప్పు వేసుకొని సమావేశానికి హాజరు కావలసినదిగా పిలుపునివ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం కన్వీనర్ బొడ్డు దేవయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ హాజరై మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం మన జాతి కోసం 30 సంవత్సరాలు పోరాడి అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ద్వారా మనకు హక్కులు సంపాదించి పెట్టినాడు ఆయన సంపాదించిన హక్కులను షెడ్యూల్డ్ కులాలలోని 59 కులాలు జనాభా ప్రాతిపదికన వారి వాటాలు పంచుకోవాలని, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినది దానికి అనుగుణంగానే ఈ రాష్ట్ర ప్రభుత్వము అమలు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 47 వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయకుమార్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు వెలవడగానే మన ముఖ్యమంత్రి నిండు శాసనసభలో వర్గీకరణను అమలు చేస్తానని వాగ్దానం చేసినారు కానీ కొన్ని అనివార్య కారణాల వలన అమలు చేయలేకపోయినారు ఇప్పటికైనా ఫిబ్రవరి 7వ తారీకు లోపు తప్పకుండా చేస్తాడని నమ్మకము ఉన్నది మాదిగల మీద మన ముఖ్యమంత్రికి అమితమైన ప్రేమ ఆయన రాజకీయ జీవితానికి పునాది మాదిగలే అని చాలా సార్లు బహిరంగంగా తెలిపినాడు తప్పకుండా వర్గీకరణ చేస్తాడు ఆయనకు అన్ని విధాలుగా మాదిగ జాతి తోడు నీడగా ఉండాలని తెలిపినారు ఇంకా ఈ కార్యక్రమంలో అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం కో కన్వీనర్ రామగిరి శ్రీనివాస్ మేకల మల్లికార్జున్ మాచర్ల శేఖర్ కొంద్ర తిరుపతి కాంపెల్లి లక్ష్మణ్ సిరిపాక కుమారస్వామి కాలేశ్వరం వంశీ నందిపాక శంకర్ పొడి శెట్టి జార్జి బిర్రు ఏకాంబరం పొలిమేర గోపి బట్టు సమోధర్ జన్ను పృద్వి జేరిపోతుల బాబు మరియు అరుణోదయ కళామండలి సభ్యులు బొడ్డు కుమారస్వామి బి కే బృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం డివిజన్ మొత్తం అంబేద్కర్ జగ్జీవన్ రామ్ పద్మశ్రీ మందకృష్ణ పేరుతో పాటలు పాడుతూ జనాన్ని ఉత్తేజ పరచడం జరిగినది. ఏడవ తారీఖు ఫిబ్రవరి మాదిగ బిడ్డలందరూ హైదరాబాదుకు తరలిరావాలని మరో మారు పిలుపునిచ్చారు.

## వరంగల్ మహా నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎంపీ డా. కడియం కావ్య






**హనుమకొండ, జనవరి 29,(తెలుగు వెలుగు):** గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన వరంగల్ మహా నగర పాలక సంస్థ సర్వ సభ్య సమావేశానికి మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య గారు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఎక్స్ ఆఫీషియో మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశంలో ప్రవేశ పెట్టిన ఎజెండా అంశాలను సభ ఆమోదం తెలుపుతూ తీర్మానం చేసింది. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు - వేల గొంతుల మహిళా డప్పు కళామండలి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి కి ఘన సన్మానం

### ● మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్- స్వర్ణ దంపతులు...







**హుజూరాబాద్,జనవరి 29,(తెలుగు వెలుగు):** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగలను, మాదిగ ఉప కులాలను ఏకం చేయడం కోసం లక్ష డప్పులు వేల గొంతుల మహాకళా ప్రదర్శన చేపట్టిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన కళా మండలి లో నూతనంగా ఎంపికైన కరీంనగర్ జిల్లా మహిళా డప్పు కళాకారుల జిల్లా అధ్యక్షురాలు నక్క జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షురాలు డప్పు రాధలను మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ స్వర్ణ లు బుధవారం హుజురాబాద్ లోని తన నివాసానికి మర్యాద పూర్వకంగా ఆహ్వానించి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం గత 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేయడంతో సుప్రీంకోర్టు ఏడుగురి జడ్జీలతో కూడిన ధర్మాసనం వర్గీకరణ చేయడం ద్వారా ఎస్సీ 59 ఉప కులాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం న్యాయం జరుగుతుందని తీర్పు ఇవ్వడంతో సంపన్న మాలలైనటువంటి కొంతమంది స్వార్థపరులు ఆ తీర్పును అడ్డుకోవడానికి ప్రయత్నం చేయడంతో మందకృష్ణ మాదిగ లక్ష డప్పులు వేల గొంతుల మహా కళా ప్రదర్శన ఫిబ్రవరి 7న హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై నిరసన తెలుపుతూ మాదిగ మాదిగ ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రపంచానికి తెలిసేలా చేస్తున్నారని అందులో భాగంగా పురుషుల డప్పు కళాకారులకు దీటుగా మహిళా డప్పు కళాకారుల కళా మండలి ఏర్పాటు చేయడం గర్వకారణంగా ఉందన్నారు.అదేవిధంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలందరూ ఇండ్లకు తాళాలు వేసి కుటుంబ సభ్యులందరూ ఆ మహా కళా ప్రదర్శన వేలాదిగా కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళామండలి జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) జిల్లా ఉపాధ్యక్షులు అంబాల శ్రీరామ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షురాలు ఆకినపల్లి శిరీష తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం,
30 జనవరి 2025


## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికు పాలాభిషేకం చేసిన దళితుల నాయకులు...



**హుజురాబాద్,జనవరి 29,(తెలుగు వెలుగు):** గత ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టినటువంటి దళిత బంధు దళిత జీవితాల్లో వెలుగుని నింపాలని ఆనాడు కేసీఆర్ ప్రవేశపెట్టిన అటువంటి దళిత బందును సంవత్సర కాలం నుండి ఇప్పుడున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరకాలం నుండి ఆపడం జరిగింది హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెరువుతో రెండుసార్లు అసెంబ్లీలో మాట్లాడిన మరియు ధర్నాలు రాస్తారోకోలు చేసి దళితుల వెన్నంటే ఉండి ప్రభుత్వం దిగి వచ్చే విధంగా చేసినటువంటి పాడి కౌశిక్ రెడ్డికి మా దళితుల పక్షాన ఆయనకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రాచపల్లి అనిల్ రామ్, చంద్రమౌళి, రాచపల్లి రాకేష్, ప్రశాంత్, పాత రాజేష్, గుల్లి ప్రభాకర్, కొత్తూరు విజయ్, గణపతి, ఎర్ర రాజేష్, ప్రశాంత్, రాజు, పాల్గొన్నారు.

## ప్రమాదంపై సీసీ ఫుటేజ్‌ల విడుదల

### - సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషకం






**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,జనవరి 29,(తెలుగు వెలుగు):** కరీంనగర్ జిల్లా: ఈనెల 22న తేదీన రాత్రి ఖాసీంపేట గ్రామ శివారున గుర్తు తెలియని వాహనం గన్నేరువరం గ్రామస్తుడిని యాక్సిడెంట్ చేసి వెళ్లిన సంబంధిత వాహన సీసీ ఫుటేజ్ లను పోలీసులు మంగళవారం విడుదల చేశారు. అదీ బజాజ్ మోటర్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు ఉన్నట్టుగా కనబడుతోంది. ఆక్సిడెంట్ జరిగిన స్థలంలో రోలేక్స్ అనే ఇంగ్లీష్ అక్షరాల్తో ఉన్నా బ్లాక్ కలర్ టోపీ, బ్లాక్ కలర్ అద్దాలు, బోల్ట్ ఈయర్ బర్డ్, పల్సర్ ఇండికేటర్ లైట్ లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. కావున ఈ ఆధారాలు, పైన చూపిన సీసీ ఫుటేజ్ ఫోటోల ద్వారా ప్రమాదానికి కారణమైన వ్యక్తిని గుర్తుంచి పోలీస్ కి సహకరించగలరనీ కోరారు. సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వడంతోపాటు అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్స్: సబ్ ఇన్స్పక్టర్ ఆఫ్ పోలీసు గన్నేరువరం: 8712670771 సతీష్ 7702995881, పరుశరామ్ 9849848179

## అమోజాన్‌తో మిరప పంటకు అధిక దిగుబడులు

### - అమోజన్ సీడ్స్ వారి మిరపపంట శెర్ని సీడ్స్ రకం రైతు క్షేత్ర ప్రదర్శన



**ఖానాపూర్ జనవరి 29,(తెలుగు వెలుగు):** ఖానాపూర్‌లోని మంగళవారి పేట బోటిమిది తండా గ్రామంలో ఎస్ కె యాకుబ్ రైతు మిరప వ్యవసాయ క్షేత్రంలో అమెజాన్ రీజినల్ మేనేజర్ రవి శ్రీహరి, లక్ష్మీ సీట్స్ ప్రొప్రైటర్ ఆవుల కృష్ణ ఆధ్వర్యంలో రైతు ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి సుమారు 200 మంది రైతులతో పాటు డిస్ట్రిబ్యూటర్ లక్ష్మి ఏజెన్సీస్ ,ఆవుల కృష్ణ ,కంపెనీ ప్రతినిధి రవి శ్రీహరి మాట్లాడుతూ విత్తనాలు ప్రతికూల వాతావరణాన్ని అధికమించి ముడత తెల్లగుల్లను తట్టుకొని రోగ నిరోధకశక్తి కలిగి రంగు,కొమ్మ,ఎండని తట్టుకొని అధిక దిగబడులతో లాభాలనిచ్చే రకం అని తెలిపారు. ప్రత్యేకంగా మిరప పంటల తెగుల్లను తట్టుకునే జాగ్రత్తలు తెలిపారు.రైతులు దేవేందర్, బండి వెంకటనారాయణ, గుగులోతు సదన్ పాల్గొన్నారు



## పీ.డీ.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా శ్రీకాంత్, నాగరాజు ఎన్నిక



**ఖమ్మం, జనవరి 29,(తెలుగు వెలుగు):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గం నిన్న ఖమ్మం అంబేద్కర్ భవన్ లో జరిగిన పీ.డీ.ఎస్.యూ ఉభయ సంస్థల ఐక్యత సభలో 45 మందితో ఎన్నికయింది. సంస్థ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎస్.వి.శ్రీకాంత్(సిద్దిపేట), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పొడపంగి నాగరాజు(హైదరాబాద్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మహేష్ ,మధు, కిరణ్, శ్రీకాంత్ ,రాజేశ్వర్ ,సంతోష్, నవీన్, రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా గౌతం, తిరుపతి, మస్తాన్, శ్రీనివాస్, ప్రణయ్, అజయ్, ప్రవీణ్ కోశాధికారిగా రాణా ప్రతాప్ ఎన్నికయ్యారు. 2013లో విడిపోయి రెండు తెలుగు రాష్ట్రాల్లో వేరువేరు విప్లవ ప్రవంతులుగా విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తున్న పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర కార్యవర్గాలు నిన్నటి ఐక్యత సభతో తిరిగి ఒక్కటయ్యాయి. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ లాంటి ఎంతోమంది విప్లవ వీర కిశోరాల అమరత్వాలతో పీ.డీ.ఎస్.యూ బిగిపిడికిలి జెండా నేడు దేశవ్యాప్తంగా విస్తరిస్తుందని అన్నారు.నక్షల్బరి, శ్రీకాకుళం, తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వ ఒరవడితో గత 50 సంవత్సరాలుగా ఎన్నో పౌర, ప్రజాస్వామిక, విద్యార్థి ఉద్యమాల్లో సమరశీల పోరాటాలు నిర్వహించిందనీ, సమానత్వ సమాజ స్థాపన కోసం నూతన ప్రజాస్వామిక విప్లవ ఆశయ సాధనకై పీ.డీ.ఎస్.యూ రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు. దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం ముంచుకొస్తుందని దీనికి వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించేలా తీసుకొచ్చిన యూజీసీ ప్రతిపాదనలను మరియు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించి అన్ని ఉద్యోగ అవకాశాలలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని, కార్పొరేంట్ విద్యా సంస్థలలో జర్గుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ చేపట్టాలని, డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ,పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఖబర్దార్ రేవంత్ రెడ్డి

- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే బుద్ధి చెబుతాం
- బండి సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలను సహించం
- మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ హెచ్చరిక
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,జనవరి 29,(తెలుగు వెలుగు):** కేంద్ర హోమ్ సహాయమంత్రి బండి సంజయ్ పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను గన్నేరువరం మండల బీజేపీ అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం బీజేపీ నేతలతో కలిసి మండల కేంద్రంలో ఆయన రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత గద్దర్ తన జీవితమంతా ప్రజలను రెచ్చగొట్టే పాటలను పాడారు అని అన్నారు.. మంది పిల్లలను రెచ్చగొట్టి అడవి బాట పట్టించిన ఆయన తనపిల్లలను మాత్రం అమెరికాలో చదివించారని నికేశ్ మండిపడ్డారు. దేశం కోసం ధర్మం కోసం నిరంతరం పనిచేసిన బీజేపీ కార్యకర్తలను హతమార్చిన గద్దర్ కు పద్మశ్రీ ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు బండి సంజయ్ బొమ్మను దగ్ధం చేయడాన్ని నికేశ్ తీవ్రంగా ఖండించారు. బీజేపీ నాయకుల జోలికోతే ఖబర్దర్ అని ఆయన హెచ్చరించారు. బండి సంజయ్ పేరు వింటేనే కాంగ్రెస్ నేతలు ఉలిక్కిపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే బండి సంజయ్ తో అభివృద్ధిలో పోటీ పడాలని, అభివృద్ధికి నిధులు తీసుకురావాలని సవాల్ విసిరారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు తమను విమర్శించడం మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని తిప్పర్తి నికేశ్ సూచించారు.ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ విలాసాగర్ రామచంద్రం, ఆటికం రామచంద్రం, కాంతలా శ్రీనివాసరెడ్డి, బండి తిరుపతి, బీజేవైఎం జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ కూన మహేష్, నరసింహ, స్వామి, బొమ్మాడి సురేందర్రెడ్డి, అనుమండ్ల సతీష్, కుర్ర హరీష్,వినేయ్, కరుణాకర్, బోయిని హరీష్, శివ, అజేయ్, హరీష్, మహేందర్,సతీష్, కూన ప్రశాంత్, నవీన్, రాకేష్, అబిలాష్, సంతోష్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్నా డఫోడిల్స్ పాఠశాల అధినేత

- రోడ్డు ప్రమాదంలో గాయాలైన విద్యార్థుల తండ్రి కుటుంబానికి
- రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేత
- హర్షం వ్యక్తం చేస్తున్నా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు



**నర్సంపేట,జనవరి 29,(తెలుగు వెలుగు):** నర్సంపేట కేంద్రంలోని డఫోడిల్స్ పాఠశాలలో చదువుతున్నఅయాన్, అర్మన్ విద్యార్థుల తండ్రి జావిద్ కుటుంబానికి ఆ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఓ ప్రయివేట్ కళాశాలలో పని చేస్తున్న జావిద్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు విషయం తెలుసుకున్న డఫోడిల్స్ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ మనస్సు చలించిపోయి ఆ కుటుంబానికి ఆర్థికంగా ఇరవై ఐదు వేల రూపాయలు అందించి బాసటగా నిలిచారు. ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల వద్ద పీడించి ఫీజులను వసూలు చేస్తుంటారు కానీ డఫోడిల్స్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తండ్రి ఆపదలో ఉన్నాడని తెలిసి తనకు ఆర్థిక సాయం చేయడంతో ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియామవళిని పకడ్బందీగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 29,(తెలుగు వెలుగు):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమావళిపై జిల్లా అధికారులతో బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తేదీ నుంచి ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న రాజకీయ నాయకులకు సంబంధించిన ఫోటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు వంటివి తొలగించాలని అన్నారు. బస్టాండ్, పబ్లిక్ పార్క్ వంటి ప్రజలు సందర్శించే చోట్లలో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, స్టిక్కర్లు తీసివేయాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై ఉన్న రాతలను చేరిపివేయాలని, ప్రజలను ప్రభావితం చేసే దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలను కవర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో బెల్ట్ షాపులు ఎక్కడ ఉన్నా మూసివేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భవనాలను రాజకీయ సమావేశాలకు ఉపయోగించరాదని, ప్రభుత్వ ఉద్యోగులు ఎటువంటి రాజకీయపరమైన సమావేశాల్లో పాల్గొనరాదని సూచించారు. సరైన పత్రాలు లేకుండా రూ.50 వేల కంటే ఎక్కువ నగదును తరలిస్తే సీజ్ చేయాలని అన్నారు.. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. దేవాలయాలు, చర్చిలు, మసీదులు తదితర ప్రార్థన మందిరాలను ఎన్నికల ప్రచారానికి వినియోగించకూడదన్నారు. ప్రైవేట్ భవనాల యాజమానుల అనుమతి లేకుండా పోస్టర్లు అంటించడం, రాయడం చేయకూడదన్నారు. స్థానిక అధికారుల అనుమతులు లేకుండా పార్టీలు కానీ, అభ్యర్థి గాని బహిరంగ సమావేశాలు నిర్వహించరాదన్నారు. కొత్త పథకాల ప్రకటన, ప్రాజెక్టుల శంకుస్థాపన, కొత్త పనుల మంజూరు, ఆర్థిక గ్రాంట్లు ప్రకటించడం చేయరాదన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ పై భగ్గుమన్న బిజెపి శ్రేణులు.. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం...


- ఎన్నికలైన ఏడాది తర్వాత ప్రజల్ని ఇంకా మోసం చేస్తుంది...
- మండలానికి ఒక్క ఊరిలోనే పథకాలు అని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎందుకు పెట్టలే



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,జనవరి 29,(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాలు హామీలను అమలు చేయడంలో విఫలమైందని, నాలుగు గ్యారెంటీలను పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తామన్న కాంగ్రెస్ సర్కార్ వైఖరిపై బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి మాట్లాడుతూ వంద రోజుల్లోనే హామీలు అమలుచేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు.. వన్ ఇయర్ తర్వాత వన్ విలేజ్ అనడం తెలంగాణ ప్రజలకు వెన్నుపోటు పొడవడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలానికి ఒక్క గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని ఆ గ్రామంలో 4 పథకాలను అమలు చేస్తాం' అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్నీ ఇస్తామని మభ్యపెట్టి ఏడాది తర్వాత ఒక్క గ్రామమే అని పేర్కొనటం సర్కార్ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రతి మండలం, ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటా అబద్ధపు హామీలు ఊదరగొట్టి, గద్దెనెక్కి నాన్చి నాన్చి ఇప్పుడు మండలానికి ఒక గ్రామంలోనే పథకాలను ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఒకే గ్రామంలో మాత్రమే పథకాలు ప్రారంభించి చేతులు దులుపుకోవాలని చూస్తుందని, ఇది ముమ్మాటికి ప్రజలను మోసం చెయ్యడమేనన్నారు .ప్రజలను వంచించిన కాంగ్రెస్‌ను ప్రజలు క్షమించరని, ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకపోతే కాంగ్రెస్కు తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరించారు.ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో కాంగ్రెస్ చేసిన నయవంచనను తెలంగాణ ప్రజలు క్షమించబోరని స్పష్టంచేశారు. అన్ని గ్రామాల ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను గుర్తుపెట్టుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన ప్రతి గ్రామానికి, ప్రజలకు బిజెపి అండగా ఉంటుందని , కాంగ్రెస్ చేసిన ఈ దుర్మార్గానికి, మోసానికి అనేక రకాలుగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే మండలానికి ఒక ఊరు అనే మోసపూరిత విధానాన్ని పకనపెట్టి అన్ని గ్రామాల్లో స్యాచురేషన్ పద్ధతిలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను ప్రజలు తరిమికొట్టే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర మండల సీనియర్ నాయకులు ఎడ్ల జోగి రెడ్డి మరియు చింతం శ్రీనివాస్ బోనాల మోహన్ ఎర్రోజు లక్ష్మణ్ వేల్పుల రవి గొట్టేముక్కుల తిరుపతి రెడ్డి గడ్డం అరుణ్ దురిశెట్టి రమేష్ పబ్బ తిరుపతి తమ్మన్నవేణి రాజు గడ్డం శ్రీనివాస్ రెడ్డి బుర్ర శ్రీనివాస్ అన్నాడి రమణారెడ్డి గొల్ల గణేష్ బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## మంత్రి సీతక్కను కలసిన ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్యం

- ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలి



**హనుమకొండ, జనవరి 29,(తెలుగు వెలుగు):** హైదరాబాద్ సెక్రటేరియట్ నందు వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ యాజమాన్య ప్రతినిధులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలసి వినతి పత్రం అందజేశారు. ఫిబ్రవరి 3 నుండి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరపాలని ఇంటర్ బోర్డు కొత్త నిబంధనలు పెట్టడం జరిగింది అని, దీని వలన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారని అన్నారు. ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ, పీజీ ప్రాక్టికల్లో సీసీ కెమెరాల నిబంధన లేదని, కేవలం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలో సీసీ కెమెరాలు పెట్టడం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, కావున ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరా నిబంధన ఎత్తివేయాలని మంత్రి సీతక్కకు ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్య ప్రతినిధులు బృందం వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజి అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, సభ్యులు షైన్ కుమార్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, అశోక్ రెడ్డి, జక్కుల రాజు, జనగాం శివ, నరేందర్, ఐలి కర్ణాకర్, ధనుంజయ్, శ్రీకాంత్, మహేష్, కనకరాజు, బిక్షపతి, శ్రీరామ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఇంద్రసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు



- **తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం**
- **30న స్పీకర్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం**

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం ఈ నెల 30న జరగనుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత సమావేశాలు 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు జరుగుతాయి. ఈ మేరకు పార్లమెంటరీ బులిటెన్ విడుదలైంది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడతారు. అదేరోజు ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు. అంతకుముందు రోజు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలకు ముందురోజు ఈ నెల 30న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాబోయే సమావేశాల్లో సభను సజావుగా నిర్వహించేందుకు అన్ని పార్టీలూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గతంలో సమావేశాలు జరిగిన తీరును ప్రస్తావించారు. రెండు సెషన్లలో పార్లమెంట్ సమావేశాల్లో గందరగోళం నెలకొంది. దాంతో పార్లమెంట్ ప్రతిష్ట దెబ్బతిందని, ఈ సమావేశాల్లోనైనా ప్రతిపక్ష నాయకులు, ఇతర ఎంపిలు చర్చల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం సహకరిస్తేనే పార్లమెంట్ పని చేయడంతోపాటు చర్చలు జరుగుతాయన్నారు. ఈసారి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సమతుల్య బ్జడెట్‌ను ప్రవేశపెడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అధికార పక్షమే పార్లమెంట్‌ను స్తంభింపజేస్తూ? మంత్రి సుద్దులు చెబుతున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

# ఆందోళన కలిగిస్తున్న ట్రంప్ నిర్ణయాలు



- **ఉద్యోగుల సంఖ్యను తగ్గించే యత్నాలు**
- **బై అవుట్‌ను ప్రకటిస్తూ మెమో విడుదల**

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆందళన కలిగిస్తున్నాయి. తాజాగా అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ సర్కారు బైఅవుట్‌ను ప్రకటించింది. ఈమేరకు ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమో వెలువడింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాణాలు, ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఒక ఈమెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాల ను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోపు ఓ నిర్ణయానికి రావాలని దానిలో వెల్లడించారు. ఉద్యోగాలు మానేద్దామని అనుకొని ఆగిపోయినవారు దీనిని ఎంచుకోవచ్చు. కొవిడ్ తర్వాత చాలామంది ఉద్యోగులు రిమోట్ విధానంలో పని చేస్తున్నారు. తాజాగా వారు వారానికి ఐదు రోజులు ఆఫీసులకు రావాలని ట్రంప్ సర్కారు తేల్చిచెప్పింది. ఈ కార్యాలయాల్లో విధులకు హాజరుకావడం ఇష్టం లేని ఉద్యోగులు దీనిని ఎంచుకోవచ్చని చెబుతున్నారు. సుమారు 10-15శాతం మంది దీనిని ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఇది విజయవంతంగా అమలైతే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకు తగ్గవచ్చని భావిస్తున్నారు. ఓవైపు ఫెడరల్ నిధులు, రుణాలను నిలిపివేసిన వేళ ఈ వార్త బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. చాలా స్థానిక సంస్థల ప్రభుత్వాలు, నాన్ ప్రాఫిట్ సంస్థలపై దీని ప్రభావం ఉండనుంది. గతేడాది చివరికి అమెరికాలో దాదాపు 30 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దేశం మొత్తం ఉద్యోగుల్లో ఇది 1.9శాతానికి సమానం. ప్యూ రీసెర్చి సెంటర్ లెక్కల ప్రకారం ఒక్కో ప్రభుత్వ ఉద్యోగి సగటున 12ఏళ్లపాటు పని చేస్తాడు. తాజాగా ట్రంప్ ఆఫర్‌ను కొద్ది శాతం మంది ఆమోదించినా.. అది ప్రభుత్వ పాలన, ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అనుభవం ఉన్న ఫుడ్ఇన్‌స్పెక్టర్లు, నీటి పరీక్షల విభాగం, వైమానిక రంగం, నిత్యావసర వస్తువుల రక్షణకు సంబంధించిన ఉద్యోగుల సంఖ్య తగ్గవచ్చని భావిస్తున్నారు. మరోవైపు అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఎంఎ÷-లాయిస్ అధ్యక్షుడు ఎవరెట్ కెల్లీ మాట్లాడుతూ దీనిని వాలంటరీ బైఅవుట్‌గానే చూడాలన్నారు.

# పన్ను మినహాయింపులు ఇస్తారా..? కేంద్ర బడ్జెట్‌పైనే రియల్ ఎస్టేట్ రంగం ఆశలు..!




పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటిన పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై పలు రంగాలు భారీగా ఆశలు పెట్టుకున్నాయి. ఇందులో ఒకటి రియల్ ఎస్టేట్ రంగం. వాస్తవంగా బడ్జెట్ అంటే.. అన్ని వర్గాలు తమకు ఏదైనా శుభవార్త చెబుతారేమోనని ఆశపడుతుంటాయి. ఈ సారి ప్రభుత్వం, బడ్జెట్ వైపు రియల్ ఎస్టేట్ రంగం సైతం భారీగానే ఆశలు పెట్టుకున్నది. గత ఏడాది రియల్ ఎస్టేట్ రంగం తీవ్రమైన గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నది. ఈ క్రమంలో బడ్జెట్‌లో ఏమైనా ఊరట కలుగుతుందేమోనని రియల్ ఎస్టేట్ వర్గాలు ఆశిస్తున్నాయి. ప్రస్తుతం గృహ రుణాల వడ్డీ రేట్లు పెరగడంతో పాటు ఇండ్లు కొనుగోలు చేస్తే వర్తించే పన్ను మినహాయింపులు పరిమితంగానే ఉన్నాయి. భారీగా పెరిగిన ధరల నేపథ్యంలో వేతన జీవుల ఆదాయం ఎక్కువగా ఇంటి అవసరాలకే సరిపోతుంది. దాంతో సొంతింటి కల చివరకు.. కలగానే మిగిలిపోతున్నది. రియల్ ఎస్టేట్‌కు డిమాండ్ ఉంటేనే.. మిగతా రంగాల వ్యాపారాల్లోనూ పెరుగుదల ఉంటుందని.. లేదంటే తగ్గిపోతుందని నిపుణులు పేర్కొంటున్నారు. త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో తమకు ప్రయోజనాలు కల్పిస్తుందని గృహనిర్మాణదారులతో పాటు కొనుగోలుదారులు ఆశిస్తున్నారు. సిమెంట్, స్టీల్, ఐరన్‌తో పాటు నిర్మాణానికి అవసరమయ్యే సామగ్రికి సంబంధించిన జీఎస్టీని తగ్గించడంతో పాటు గ్రీన్ బిల్డింగ్స్‌కు ప్రోత్సాహకాలు అందించాలని కోరుకుంటున్నారు. ఇక గృహ కొనుగోలుదారులు మాత్రం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 24 కింద వడ్డీరేట్లపై ఇన్‌కం ట్యాక్స్ పన్నులో మినహాయింపు పరిధిని రూ.5లక్షలకు పెంచాలని ఆశిస్తున్నారు. ప్రస్తుతం గృహ రుణ వడ్డీ రేట్లపై ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి రూ.2 లక్షలుగా ఉన్నది. నిర్మాణ సామగ్రిపై జీఎస్టీ తగ్గింపుతో పాటు వడ్డీ రేట్లపై ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.5లక్షలకు పరిమితి పెంచితే రియల్ ఎస్టేట్ రంగం భారీగా వృద్ధి చెందే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గృహ రుణ వడ్డీ రేట్లపై ఆదాయపు పన్ను రూ.2లక్షలు బాగా తక్కువ అని పేర్కొంటున్నారు. పన్ను మినహాయింపును పరిమితి రూ.5లక్షలకు పెంచితే ఇండ్లను కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తారని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. దాంతో రియల్ ఎస్టేట్ పుంజుకోవడంతో పాటు ఆదాయపు పన్ను రూపంలోనూ ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరుతుందని రియల్ ఎస్టేట్ నిపుణులు పేర్కొంటున్నారు. మరి ఈ సారి బడ్జెట్‌లో ఏమైనా నిర్మాణ రంగానికి కేంద్రం ఊరట కల్పిస్తుందా? లేదా? వేచి చూడాల్సిందే.

# జడలు విప్పుతున్న అంతుచిక్కని వ్యాధి

- **వాంతులు విరేచనాలతో పెరుగుతున్న రోగుల సంఖ్య**
- **ఆస్పత్రులకు క్యూ కడుతున్న జనాలు**



**పుణె,:** పూణెలో అంతుచిక్కని వ్యాధి రోజురోజుకీ జడలు విప్పుకుని వికృతంగా మారుతుంది. వాంతులు, విరుచనాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న రోగులు క్రమంగా పక్షవాతం బారీన పడుతున్నారు. అయితే ఈ వ్యాధి ఎటునుంచి వ్యాపిస్తుందో ఇంత వరకు అధికారులు గుర్తించలేకపోయారు. దీంతో ఇప్పుడు సర్వత్రా ఆందోళన నెలకొంది. కొందరు నీటి ద్వారా అని చెబితే.. మరికొందరు పచ్చి మాంసం ద్వారా అని చెబుతున్నారు.. ఏడాది జనవరి మధ్యలో పూణేలోని కిర్కత్‌వాడి ప్రాంతానికి చెందిన 50 ఏళ్ల మహిళ పక్షవాతానికి గురై పూణెలోని హాస్పిటల్‌లో చేరింది. పూణేలోని సిన్హాగడ్ రోడ్‌కు సమీపంలోని వారి టౌన్‌షిప్‌లో వారం రోజుల క్రితం డయేరియాతో బాధపడుతున్న మహిళ ఉన్నట్లుండి నడుం కింది భాగంలో తిమ్మిరి, చివరికి పక్షవాతానికి గురైనట్లు బాధిత మహిళ భర్త వైద్యులకు తెలిపాడు. ఆ తర్వాత టౌన్‌షిప్‌లోని మరో ముగ్గురు ఇదే లక్షణాలతో ఆసుపత్రిలో చేరారు. ఈ నలుగురు రోగులకు ఉఃసూ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. మొదటి రోగి మల నమూనా పరీక్షలో క్యాంపిలోబాక్టర్ జెజుని అనే వ్యాధికారక బ్యాక్టీరియాను వైద్యులు గుర్తించారు. క్యాంపిలోబాక్టర్ జెజుని అనేది కలుషితమైన నీరు, పచ్చి పాలు, కలుషితమైన మాంసం ద్వారా వ్యాపించే బ్యాక్టీరియా. జనవరి నెలారంభం నుంచి ఇదే నగరంలో 110 గులియన్-బారే సింద్రోమ్ అనుమానిత కేసులు నమోదయ్యాయి. పూణేకు చెందిన రోగి సోలాపూర్‌లో సింద్రోమ్‌కు చికిత్స పొందుతూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కారణంగా ఆదివారం మరణించాడు. పూణేలో మరో 13 మంది రోగులు వెంటిలేటర్ సపోర్టుతో చికిత్స పొందుతున్నారు. మొత్తం రోగులలో 20 తొమ్మిదేళ్ల కంటే తక్కువ వయస్సున్న పిల్లలు కూడా ఉన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ద్వారా స్టూల్ శాంపిల్స్‌ను పరీక్షించిన 44 మంది రోగులలో, ఐదుగురికి క్యాంపిలోబాక్టర్ జెజుని ఇన్‌ఫెక్షన్లు ఉండగా, 14 మందికి నోరోవైరస్ ఉన్నట్లు కనుగొన్నారు. నోరోవైరస్ ఒక వ్యక్తి నుంచి మరొకరికి ప్రత్యక్షంగా తాకడం, గాలి ద్వారా వ్యాపిస్తుంది. రెండు వ్యాధికారకాలు జ్వరం, కడుపు నొప్పి, విరేచనాలు కలిగిస్తాయి. రెండు మూడు రోజుల తర్వాత ఈ లక్షణాలు తగ్గుతాయి. ఆ తర్వాత మూడు రోజులు లక్షణరహితంగా ఉంటారు. ఇది క్రమంగా తిమ్మిరిగా మారి పక్షవాతానికి దారి జీబీఎస్ వ్యాధిగా అభివృద్ధి చెందుతుందని.. ఇన్‌ఫెక్షియస్ వ్యాధుల నిపుణుడు డాక్టర్ అమిత్ ద్రావిడ్ తెలిపారు. సింద్రోమ్‌లో రోగుల రోగనిరోధక వ్యవస్థ, నరాల కణాలపై దాడి చేస్తుంది. ఇది వ్యాధికారక జీవిని యాక్టివ్ చేయడం వల్ల పక్షవాతం, తిమ్మిరి, బలహీనతకు దారితీస్తుంది. ఇది రోగి ఒంట్లో రోజులు, సంవత్సరాలు కూడా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఇది మరణానికి కారణమవుతుంది. ప్రస్తుతం పూణేలో క్యాంపిలోబాక్టర్, నోరోవైరస్ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి తీవ్రంగా ఉంది. జా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ స్టేట్స్ ప్రకారం.. క్యాంపిలోబాక్టర్ సోకిన ప్రతి వెయ్యి మంది రోగులలో ఒకరికి ఉఃసూ (ఉబీత్గి÷÷జీతిని-ఃజీసస। ÷సూనిటసనీప।) సింద్రోమ్ అభివృద్ధి అవుతుందని, అయితే నోరోవైరస్ విషయంలో ఈ మార్పు కాస్త అరుదుగా ఉంటుందని పేర్కొంది. అయితే క్యాంపిలోబాక్టర్, నోరోవైరస్ ఇన్ఫెక్షన్ల మూలాలు మాత్రం ఇంకా కనుగొనలేదని, ఆరోగ్య బృందాలు ప్రతిరోజూ ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తున్నాయని అధికారులు తెలిపారు. పూణేలో జనవరి 9న మొదటి కేసు నమోదైంది. ఆదివారం నాటికి 88 మంది రోగులు పూణే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, 15 మంది పక్కనే ఉన్న పింప్రి చించ్‌వాడ్‌లో, ఏడుగురు సమీప గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారిలో ఈ వ్యాధి లక్షణాలు కనిపించి నట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. పట్టణ నివాసాలు, గ్రామాలు, వ్యవసాయ భూమి, పౌల్ట్రీ ఫామ్‌లు ఉన్న ప్రాంతాల్లో అధిక కేసులు నమోదవుతున్నాయి. ఒక్క సింహగడ్ రోడ్‌లోని జీబీఎస్ రోగులలో అరవై శాతం మంది డయేరియాతో బాధపడుతున్నారని రాష్ట్ర ఆరోగ్య తెలిపింది. కలుషితమైన నీరు, బహుశా పౌల్ట్రీ ఫామ్‌లు మానవ నివాసాలకు దగ్గరగా ఉండటం వల్ల ఈ అంటువ్యాధులు వ్యాపిస్తున్నట్లు ఓ అధికారి అభిప్రాయపడ్డారు. క్యాంపిలోబాక్టర్ జెజుని సోకిన ప్రతి లక్ష మంది రోగులలో 0.3 మంది ఉఃసూను అభివృద్ధి చెందుతుందని, పూణేలో ఇన్ఫెక్షన్లు లక్ష కంటే ఎక్కువ ఉండవచ్చని అధాకారులు భావిస్తున్నారు. ఎందుకంటే పూణెలో ఇప్పటికే పలు ఆస్పత్రుల్లో డయేరియాలో బాధపడుతున్న రోగులు ఇబ్బడిముబ్బడి గా ఉన్నారు. ప్రభావిత ప్రాంతంలోని 64,238 మందిని డోర్-టు డోర్ సర్వే చేయగా జనవరి 25 వరకు 124 అతిసార కేసులు గుర్తించారు. నగరం మొత్తంలో మరిన్ని కేసులు ఉండొచ్చని భావిస్తున్నారు. ఇక ఉఃసూ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి నేపథ్యలో మహారాష్ట్ర ప్రభుత్వం ఉచిత వైద్యం అందించేందుకు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే.



# రాజ్‌కోటలో పాగా ఎవరిదో?



**రాజ్‌కోట్:** భారత స్పిన్నర్లకు.. ఇంగ్లండ్ పేసర్లకు మధ్య పోరులా సాగుతున్న ఐదు టీ20ల సిరీస్ కీలక దశకు చేరుకుంది. మంగళవారం రాజ్‌కోట్‌లో ఇరు జట్ల మధ్య మూడో మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే 2–0తో ఆధిక్యంలో ఉన్న టీమిండియాకు ఈ మ్యాచ్ గెలిస్తే సిరీస్ దక్కుతుంది. అటు పర్యాటక ఇంగ్లండ్ మాత్రం తీవ్ర ఒత్తిడిలో ఉంది. వరుసగా రెండు మ్యాచ్‌ల ఓటమి వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసినట్టయ్యింది. చెన్నైలో వారికి గెలుపు అవకాశం వచ్చినా తిలక్ ధాటికి చేజారింది. ఇక సిరీస్‌లో సజీవంగా ఉండాలంటే నేటి మ్యాచ్‌లో వారికి విజయం తప్ప మరో దారి లేదు.సూర్య ఫామ్‌పై ఆందోళన: గతేడాది సూర్యకుమార్ టీ20 జట్టు పగ్గాలు చేపట్టాక భారత్ దూసుకెళ్తోంది. కానీ అతడి ఫామ్ మాత్రం ఆందోళనకరంగా మారింది. చివరి 10 ఇన్నింగ్స్‌లో ఒకే అర్ధసెంచరీ సాధించాడు. ఈ సిరీసలోనూ అతడు ఈడెన్‌లో డకౌట్ కాగా, రెండో మ్యాచ్‌లో 12 పరుగులే చేశాడు. అలాగే శాంసన్ షార్ట్ పిచ్ బంతులను ఎదుర్కోవడంలో తడబడుతున్నాడు. మరో ఓపెనర్ అభిషేక్ ఉన్న కాసేపు ధాటిగా ఆడుతున్నాడు. తిలక్ మాత్రం అద్వితీయ ఫామ్‌తో ఆకట్టుకుంటున్నాడు. జురెల్ స్థానంలో శివమ్ దూబే, రమణ్‌దీపలలో ఒకరికి చోటు లభించవచ్చు. అలాగే మధ్య ఓవర్లలో లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్‌ను ఎదుర్కొనేందుకు దూబేను బరిలోకి దింపవచ్చు. ఏకైక స్పెషలిస్ట్ పేసర్ అర్ష్‌దీప్, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి చెన్నైలో పరుగులు సమర్పించుకున్నారు. పేస్‌ను బలోపేతం చేయాలనుకుంటే బిష్ణోయ్ స్థానంలో షమిని తీసుకోవచ్చు. మరోవైపు స్థానిక పిచ్ బౌలర్లకు సవాల్‌గా మారనుంది. కాబట్టి టాపార్డర్ వేగంగా ఇన్నింగ్స్‌ను ఆరంభిస్తే ప్రత్యర్థి ముందు భారీ ఛేదనను ఉంచేందుకు చాన్స్ ఉంటుంది.

బ్యాటింగ్ బలహీనంగా..: చెన్నై మ్యాచ్ బరిలోకి దిగిన జట్టులో ఇంగ్లండ్ ఎలాంటి మార్పులూ చేయలేదు. అదే జట్టుతో రాజ్‌కోట్‌లో ఆడనుంది. ఆ జట్టు టాపార్డర్‌తో పాటు మిడిలార్డర్ కూడా పెద్దగా ఆకట్టుకోవడం లేదు. కెప్టెన్ బట్లర్ ఒంటరి పోరాటం సాగిస్తున్నాడు. ఐపీఎల్‌లో భయపెట్టిన ఫిల్ సాల్ట్‌తో పాటు మరో ఓపెనర్ డకెట్ ప్రభావం చూపడం లేదు. బ్రూక్, లివింగ్‌స్టోన్ కూడా తేలిపోతున్నారు. తన తొలి టీ20లో జేమీ స్మిత్ ఆకట్టుకున్నా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. కార్స్ భారీ షాట్లతో కాసేపు భారత్‌ను ఒత్తిడిలోకి నెట్టగలిగాడు. అలాగే ఇంగ్లండ్.. ఈ మ్యాచ్‌లోనూ పేసర్లపైనే భారం వేయనుంది. కానీ ఆర్చర్ మాత్రం చెన్నైలో ధారాళంగా పరుగులిచ్చుకున్నాడు. స్పిన్నర్ రషీద్ మాత్రమే భారత బ్యాటర్లను కట్టడి చేయగలుగుతున్నాడు.తుది జట్లు భారత్ (అంచనా): శాంసన్, అభిషేక్, సూర్యకుమార్ (కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్, జురెల్/దూబే/రమణ్‌దీప్, సుందర్, అక్షర్, బిష్ణోయ్/షమి, అర్ష్‌దీప్, వరుణ్ చక్రవర్తి.

ఇంగ్లండ్: డకెట్, సాల్ట్, బట్లర్ (కెప్టెన్), బ్రూక్, లివింగ్‌స్టోన్, స్మిత్, ఒవెర్టన్, కార్స్, ఆర్చర్, రషీద్, ఉడ్.

పిచ్‌జిరాజ్‌కోట్ వికెట్‌పై బ్యాటర్లదే హవా. ఇక్కడ జరిగిన ఐదు టీ20ల్లో తొలి ఇన్నింగ్స్ సగటు 189. అలాగే తమ చివరి మ్యాచ్‌లో భారత జట్టు శ్రీలంకపై 228/5 స్కోరు సాధించింది. అంతేకాకుండా ఈనెలారంభంలో భారత మహిళల జట్టు రెండు వన్డేల్లో ఐర్లాండ్‌పై 370, 435 పరుగులతో బెంబేలెత్తించింది.

# దేశీయ ఒలింపిక్స్‌కు వేళాయె



**హైదరాబాద్ :** ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ క్రీడా పండుగకు ఉత్తరాఖండ్ వేదికైంది. హిమగిరుల పాదల చెంత ఉత్తరాఖండ్ కొండ ప్రాంతాల నడుమ 38వ జాతీయ క్రీడలను అట్టహాసంగా నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. సోమవారం నుంచే కొన్ని క్రీడాంశాల్లో పోటీలు మొదలవగా, మంగళవారం డెహ్రాడూన్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో ప్రధాని నరేంద్ర మోదీ అధికారికంగా జాతీయ క్రీడలను ప్రారంభించనున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన పది వేల మందికి పైగా అథ్లెట్లు 32 క్రీడాంశాల్లో పోటీ పడనున్నారు. 18 రోజుల పాటు జరగనున్న ఈ పోటీలకు డెహ్రాడూన్ ప్రధాన వేదిక కాగా, మరో ఆరు నగరాలు ఇతర వేదికలు. దేశీయ ఒలింపిక్స్‌గా పిలుచుకునే ఈ క్రీడలు వచ్చే నెల 14వ తేదీ వరకు జరగనున్నాయి. స్టార్లు లేక వెలవెల: ఒలింపియన్లు నీరజ్ చోప్రా, పీవీ సింధు, మనుభాకర్, నిఖత్ జరీన్, ఇషా సింగ్, ఆర్చరీ వరల్డ్ చాంపియన్ జ్యోతి సురేఖ వంటి స్టార్లు వివిధ కారణాలతో క్రీడలకు దూరమవడంతో స్టార్లు లేని వెలితి స్పష్టంగా కనిపిస్తోంది. ఇక.. బాక్సింగ్‌లో లవ్లీనా, అథ్లెటిక్స్‌లో యర్రాజీ జ్యోతి, జ్యోతికశ్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. తెలంగాణ నుంచి బధిర షూటర్ ధనుష్ శ్రీకాంత్, ఆర్చర్ చికితరావు, ఆంధ్రప్రదేశ్ నుంచి షూటర్ మద్దినేని ఉమామహేష్, వెయిట్‌లిఫ్టర్ పల్లవి రాష్ట్ర పతాకధారులుగా వ్యవహరించనున్నారు.క్రీడాకారుల పాలిట శాపంగా శాట్, శాప్!ఈ క్రీడల్లో తెలంగాణ నుంచి 212 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి 165 మంది తలపడుతున్నారు. అయితే, రెండు రాష్ట్రాల్లోనూ శాట్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ), శాప్ (స్పోర్ట్స్ అథారిటీ ఆప్ ఆంధ్రప్రదేశ్) అలక్ష్యం క్రీడాకారుల పాలిట శాపంగా మారింది.

సరైన సన్నద్ధత లేకుండా క్రీడాకారులు ఉత్తరాఖండ్‌కు బయలుదేరారు. తెలంగాణలో ఆఖరి నిమిషం వరకు క్రీడలకు బడ్జెట్ కేటాయించకపోవడంతో క్రీడాకారులకు కిట్ల పంపిణీలో తీవ్ర జాప్యం జరిగింది. కిట్ బ్యాగులపై భారత ఒలింపిక్ సంఘం లోగోను కూడా శాట్ సరిగ్గా ముద్రించలేకపోయింది. ఇక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్కటే ఒలింపిక్ సంఘం ఉన్నా శాప్ బాధ్యతరాహిత్యంతో ఇప్ప టికి సగం మంది క్రీడాకారులకు కిట్లు అందలేదు. ఏపీ ఒలింపిక్ సంఘం సొంత నిధులతో 115 మంది క్రీడాకారులకు కిట్లు అం దించింది. శాప్‌లోని ఓ అధికారి ఒంటెద్దు పోకడలతో కిట్లు లేకుండానే పలువురు క్రీడాకారులు పయనమయ్యారు.

# తులకు శుభవార్త మళ్లీ ఖాతాల్లోకి డబ్బులు

దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. అది ఏంటంటే ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీం కింద రైతులకు 19వ విడత డబ్బుల సాయం అందించే తేదీ ఖారారైంది. ఈ క్రమంలో ఫిబ్రవరి 24, 2025న విడుదల చేయబోతున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. ఈ పథకం కింద ప్రధాని నరేంద్ర మోదీ బీహార్ రాష్ట్రం నుంచి ఈ 19వ విడత నిధులను విడుదల చేయనున్నారు. కిసాన్ యోజన కింద అర్హత కలిగిన రైతు ఖాతాకు రూ. 2,000 చొప్పున మంజూరు చేస్తారు.


వ్యవసాయ శాఖ మంత్రి..గత 18వ విడత, 2023 అక్టోబర్ 5న మహారాష్ట్రలోని వాషిమ్ నుంచి విడుదలయ్యింది. ఇందులో 9 కోట్ల రైతుల ఖాతాలకు రూ. 20,000 కోట్లను జమ చేశారు. ఈ విషయాన్ని బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన కర్పూరి ఠాకూర్ 101వ జయంతి వేడుకల్లో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ "వ్యవసాయం, రైతుల అభివృద్ధికి బీహార్ ప్రభుత్వం అద్భుతంగా పని చేస్తుందని ప్రస్తావించారు. ఈ క్రమంలో 19వ విడత పంపిణీకి ప్రధాని బీహార్ రాబోతున్నారని స్పష్టం చేశారు.



మూడు విడతలుగా.ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని 2019లో భారత ప్రభుత్వం ప్రారంభించింది. ఇది రైతులకు ఆర్థిక సహాయం అందించడం, వారి జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా రూపొందించబడింది. ఈ పథకం కింద అర్హత కలిగిన రైతులకు ఏడాదికి రూ. 6,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ మొత్తం మూడు విడతలుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 2,000 చొప్పున జమ చేస్తారు. ఈ పథకం ద్వారా రైతులకు మేలు చేయడమే కాక, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి నగదు రూపంలో సాయం అందిస్తున్నారు. ఈ పథకం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 18 విడతలుగా రూ. 2 లక్షల కోట్లకు పైగా రైతుల ఖాతాలకు జమ చేశారు.పీఎం కిసాన్ లబ్ధిదారులు వారి జాబితాను ఎలా చూసుకోవాలంటే..రైతులు తమ గ్రామం, జిల్లా, రాష్ట్రం ఆధారంగాయోజన లబ్ధిదారుల జాబితాను సులభంగా తనిఖీ చేసుకోవచ్చు. లభ్యమయ్యే సమాచారాన్ని తెలుసుకోవడానికి, మీరు ఈ క్రింది విధానాలను పాటించాలి.ఆ తర్వాత నో యూవర్ స్టేటస్ పై క్లిక్ చేయండిఅక్కడ మీరు నమోదు చేసిన రిజి స్ట్రేషన్ నంబర్, క్యాప్చా ఎంటర్ చేయండి

ఆ తర్వాత మీరు అప్లై చేసుకున్న సమాచారం మీకు చూపిస్తుంది జాబితాలో మీ పేరు ఉంటే మీరు ఈ పథకం కింద ఆర్థిక సహాయం పొందవచ్చురైతుల కోసం.ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రతి సంవత్సరమూ కొనసాగించడమే కాక, క్రమం తప్పకుండా విడతలుగా రైతుల ఖాతాలకు డబ్బు జమ చేయడం ద్వారా, రైతులకు గణనీయమైన ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తోంది. ఈ పథకం రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి దోహదపడుతోంది.

# స్టాక్ మార్కెట్లో నిన్నటి నష్టాలకు బ్రేక్ ఈరోజు మాత్రం



ఈరోజు భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం సానుకూలంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ఉదయం 10 గంటలకు సెన్సెక్స్ 437.50 పాయింట్లు పెరిగి 75,803.67 స్థాయిలో ఉండగా, నిఫ్టీ 50 సూచీ 77.55 పాయింట్లు లేదా 0.34 శాతం పెరిగి 22,906.70 వద్ద ట్రేడైంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 699 పాయింట్లు పెరుగగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ మాత్రం 742 పాయింట్లు తగ్గింది. ప్రపంచ మార్కెట్ల మిశ్రమ సంకేతాల మధ్య భారత స్టాక్ మార్కెట్లు బలమైన లాభాలను నమోదు చేశాయి. ఈ రోజు మార్కెట్‌లో ప్రధానంగా ప్రభుత్వ రంగ కంపెనీలు, బ్యాంక్ స్టాక్‌లు కీలక పాత్ర పోషించాయి.టాప్ 5 స్టాక్స్%దీూజు% సెన్సెక్స్‌లో 30 స్టాక్‌లలో 21 స్టాక్‌లు లాభపడినవిగా కనిపించాయి. అందులో యాక్సిస్ బ్యాంక్ బజాజ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్, బ్యాంక్ లాభాలను అందుకున్నాయి. కానీ సన్ ఫార్మా మహీంద్రా మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, నష్టాలను నమోదు చేశాయి. పీఎస్‌యూ బ్యాంక్ సూచీ 2.04% పెరిగి అగ్రస్థానంలో నిలిచింది. నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, రియాల్టీ వంటి సూచీలు కూడా 1% వృద్ధిని నమోదు చేశాయి. ఐటి, మెటల్, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు కూడా పాజిటివ్ జోన్లో ఉన్నాయి.ఈ షేర్లపై దృష్టిఈరోజు , టెక్నోప్యాక్ పాలిమర్స్ షేర్లు ముఖ్యంగా చర్చనీయాంశంగా ఉన్నాయి. వాటి గడువు తేదీ రేపు (జనవరి 29, 2025) ముగుస్తున్న నేపథ్యంలో, షేర్లు ఎక్స్-డివిడెండ్‌గా ట్రేడ్ కానుండగా, టెక్నోప్యాక్ పాలిమర్స్ ఎక్స్-బోనస్‌గా ట్రేడవుతాయి. 2024 అక్టోబర్ నుంచి నిఫ్టీ 50 సూచీ 11.6 శాతం పడిపోయింది. ఇది గడచిన 10 సంవత్సరాలలో ఇది రెండో అతిపెద్ద పతనం అని అంచనా వేయబడుతోంది. గతంలో 2015 – 2016లో నిఫ్టీ 21 శాతం పడిపోయింది. హెల్త్‌కేర్, ఫార్మా సూచీలు వరుసగా 1.50%, 1.45% పడిపోయాయి. సూచీ కూడా 0.36% తగ్గింది. ఆటో సూచీ కూడా స్వల్పంగా 0.02% తగ్గింది. ముఖ్యంగా నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 0.97% క్షీణించగా, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 0.07% పెరిగింది.

కీలక ఒప్పందాలుసోలార్ హెూల్డింగ్స్ లిమిటెడ్, లిమిటెడ్‌తో 680 సామర్థ్యం గల ఫర్మ్ డిస్పాచబుల్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌పై విద్యుత్ కొనుగోలు ఒప్పందం పై సంతకం చేసింది. ఈ ప్రాజెక్ట్ గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్‌లో అభివృద్ధి చెందనుంది. ట్రాన్స్‌ఫార్మర్లు రెక్టిఫైయర్లు (ఇండియా) పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, అదానీ ఎనర్జీ ఇతర సంస్థల నుంచి రూ.362 కోట్ల విలువైన ఆర్డర్‌లను పొందినట్లు తెలిపింది.

## 'టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్' బుమ్రా



భారత పేస్‌గన్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఐసీసీ పురుషుల 'టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్' అవార్డుకు ఎంపికయ్యాడు. గతేడాది అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన బుమ్రా ఆడిన 13 మ్యాచ్‌ల్లో 14.92 సగటుతో 71 భారత పేస్‌గన్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఐసీసీ పురుషుల 'టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్' అవార్డుకు ఎంపికయ్యాడు. గతేడాది అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన బుమ్రా ఆడిన 13 మ్యాచ్‌ల్లో 14.92 సగటుతో 71 వికెట్లు పడగొట్టాడు. 2024 భారత జట్టు విజయాల్లో బుమ్రాదే కీలకపాత్ర. 'టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు కోసం ఇంగ్లండ్ ప్లేయర్లు బ్రూక్, రూట్, కమిందు మెండిస్ (శ్రీలంక) పోటీపడినా.. వారందరిన్నీ వెనక్కునెట్టి బుమ్రా అవార్డును సొంతం చేసుకొన్నాడు. 2018లో విరాట్ కోహ్లీ తర్వాత ఈ అవార్డుకు ఎంపికైన భారత ఆటగాడిగా నిలిచాడు.వన్డేల్లో స్మృతి: మహిళల అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో పరుగుల వరదపారించిన భారత డాషింగ్ బ్యాటర్ స్మృతి మంధాన ఐసీసీ మహిళల 'వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్' అవార్డును దక్కించుకొంది. లారా వొల్వార్డ్ (దక్షిణాఫ్రికా), టామీ బ్యూమాంట్ (ఇంగ్లండ్), హేలీ మాథ్యూస్ (వెస్టిండీస్) కూడా అవార్డు కోసం పోటీపడ్డారు. అయితే, గతేడాది 13 ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 747 పరుగులు సాధించిన మంధాన ఈ అవార్డును సొంతం చేసుకొంది. 2018, 2022లో మంధాన 'ఉమెన్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్'గా నిలిచింది.

## భారత జీఎం వైశాలికి షేక్‌హ్యాండ్ ఇవ్వనన్నాడు



ఇక్కడ జరుగుతున్న టాటా స్టీల్ చెస్ టోర్నమెంట్‌లో ఉజ్బెకిస్థాన్ గ్రాండ్‌మాస్టర్ నోడిర్బెక్ యాకుబోయెవ్ ప్రవర్తించిన తీరు విమర్శలకు దారి తీసింది. ఎల్లెడెలా విమర్శలు వెల్లువెత్తడంతో.భారత జీఎం వైశాలికి షేక్‌హ్యాండ్ ఇవ్వనన్నాడు తర్వాత వివరణ ఇచ్చుకున్న ఉజ్బెక్ ఆటగాడువికాన్ జీ: ఇక్కడ జరుగుతున్న టాటా స్టీల్ చెస్ టోర్నమెంట్‌లో ఉజ్బెకిస్థాన్ గ్రాండ్‌మాస్టర్ నోడిర్బెక్ యాకుబోయెవ్ ప్రవర్తించిన తీరు విమర్శలకు దారి తీసింది. ఎల్లెడెలా విమర్శలు వెల్లువెత్తడంతో తర్వాత అతడు క్షమాపణ చెప్పాడు. ఇంతకీ ఏమైందంటే..నోడిర్బెక్‌తో చాలెంజర్స్ నాలుగో రౌండ్‌కు ముందు అతడితో వైశాలి కరచాలనం చేయబోయింది. కానీ ఉజ్బెక్ ఆటగాడు అందుకు నిరాకరించాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో..యాకుబోయెవ్ తీరుపై చెస్ అభిమానులు, నెటిజన్లు మండిపడ్డారు. దాంతో తన ప్రవర్తనపై 23 ఏళ్ల నోడిర్బెక్ వివరణ ఇచ్చాడు. 'వైశాలి, ఆమె సోదరుడిపట్ల నాకెంతో గౌరవం ఉంది. మతపరమైన ఆచారాల కారణంగా ఇతర స్త్రీలను తాకను. అయితే నా ప్రవర్తనతో వైశాలి నొచ్చుకున్నట్టయితే క్షమించాలి' అని నోడిర్బెక్ కోరాడు.

## 34 ఏళ్ల తర్వాత..పాక్ గడ్డపై విండీస్ విజయం



**ముల్తాన్:** పాకిస్థాన్‌తో మూడు రోజుల్లో ముగిసిన రెండో టెస్టులో వెస్టిండీస్ 120 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. అలాగే రెండు టెస్టుల ఈ సిరీసను 1–1తో సమం చేసింది. 1990, నవంబరులో విండీస్ జట్టు పాక్‌లో చివరిసారి టెస్టు నెగ్గింది. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన లెఫ్టామ్ స్పిన్నర్ జోమెల్ వారికన్ ఈ సారి 5 వికెట్లతో దెబ్బతీశాడు. 254 పరుగుల ఛేదనలో ఓవర్‌నైట్ స్కోరు 76/4తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆతిథ్య జట్టు 133 రన్స్‌కే కుప్పకూలింది. బాబర్ (31), రిజ్వాన్ (25) మాత్రమే రాణించారు. సింక్లెయిర్‌కు 3, మోటీకి 2 వికెట్లు దక్కాయి. ఓవరాల్‌గా రెండు టెస్టుల సిరీసలో స్పిన్నర్లకే 69 వికెట్లు లభించడం ఇదే తొలిసారి. తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ 163, పాక్ 154 పరుగులు, విండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 244 రన్స్ సాధించాయి.

## రంజీ బరిలో కోహ్లీరంజీ ట్రోఫీ బరిలో దిగుతున్నాడు



**న్యూఢిల్లీ:** పుష్కర కాలం తర్వాత విరాట్ కోహ్లీ రంజీ ట్రోఫీ బరిలో దిగుతున్నాడు. ఈనెల 30 నుంచి ఇక్కడి అరుణ్ జైట్లీ స్టేడియంలో రైల్వేసతో జరిగే మ్యాచ్‌లో విరాట్ ఆడనున్నాడు. ఈమేరకు సోమవారం ప్రకటించిన ఢిల్లీ జట్టులో కోహ్లీ పేరు కూడా ఉంది. ప్రాక్టీస తోపాటు మ్యాచ్ సందర్భంగా కూడా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టనున్నట్టు ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికె ట్ సంఘం (డీడీసీఏ) కార్యదర్శి అశోక్ శర్మ తెలిపాడు. మామూలుగా రంజీ మ్యాచ్‌లకు స్టేడియంలో ఒకటే స్టాండులో అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పిస్తారు. కానీ విరాట్ ఆడుతుండడంతో మూడు స్టాండ్స్‌లో ప్రవేశం కల్పించనున్నట్టు వెల్లడించాడు.ఇదిలావుండగా హరియాణాతో జరిగే మ్యాచ్‌లో కర్ణాటక తరఫున కేఎల్ రాహుల్ ఆడనున్నాడు. హైదరాబాద్ తరఫున పేసర్ సిరాజ్, సౌరాష్ట్ర తరఫున జడేజా ఆడడానికి సమ్మతి తెలిపారు. అయితే, బీసీసీఐ అవార్డుల కార్యక్రమం కారణంగా రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్ ముంబై ఆఖరి లీగ్ మ్యాచ్‌కు అందుబాటులో ఉండడం లేదు.

## వారానికి నాలుగు రోజులే పని.. ఉద్యోగుల సంతోషం

మీరు కార్పొరేట్ కంపెనీలో పనిచేస్తున్నారా. అయితే వారానికి ఐదు రోజులు పనిచేయాల్సిన పనిలేదు. ఎందుకంటే ఇప్పుడు వారంలో 4 రోజుల పనిదినాల నిర్ణయానికి ఆమోదం తెలిపారు. దీనిని తాజాగా యునైటెడ్ కింగ్‌డమ్ దీనిని అమలు చేస్తున్నారు. 200 కంటే ఎక్కువ కంపెనీలు తమ ఉద్యోగుల కోసం నాలుగు రోజుల పని వారాన్ని అంగీకరించాయి. ఈ సంస్థలు సమిష్టిగా 5,000 మందికి పైగా ఉద్యోగులను నియమించుకున్నాయి. వీటిలో ఎక్కువ భాగం ఛారిటీ, మార్కెటింగ్, టెక్నాలజీ వంటి రంగాలకు చెందినవి. 4 డే వీక్ ఫౌండేషన్ ద్వారా ప్రచారం చేస్తున్న ఈ నిర్ణయానికి ఇప్పుడు సానుకూలంగా నిర్ణయం వచ్చిందని చెప్పవచ్చు.

ఇప్పటికే పలు కంపెనీల్లో..ఇది ఉద్యోగులు, యజమానులు ఇద్దరికీ ఉపయోగకరమైనదని అనేక బ్రిటిష్ కంపెనీలు ఇప్పటికే ఈ విధానాన్ని విజయవంతంగా అనుసరిస్తున్నాయి. ప్రారంభంలో మార్కెటింగ్, ప్రకటనలు, ప్రజా సంబంధాలు వంటి రంగాలలో మార్పును ఆమోదించాయి.



# సినిమాకు ఎంట్రీ ఇస్తున్న సైఫ్ కొడుకు

## హీరోయిన్‌గా శ్రీలీల..?



బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇబ్రహీం బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చాడు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్. సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ పెడుతూ.. ఇబ్రహీంని బాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్నాను అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టాడు. 12 ఏండ్ల క్రితం ఇబ్రహీం అలీఖాన్ తల్లి అమృత (సైఫ్ అలీఖాన్ మొదటి భార్య)ని మొదటి సారి నేను కలిశాను. తనను డింగి అని పిలవడం నాకు అలవాటు. అమృత మా నాన్నతో కలిసి ధర్మ ప్రొడక్షన్స్‌లో 'దునియా' అనే సినిమా చేసింది. ఈ సినిమా తర్వాత మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తనతో కలిసి చైనీస్ డిన్నర్ చేయడం.. జేమ్స్ బాండ్ సినిమా చూడడం.. ఇప్పటికి మర్చిపోలేను. మేము కలిసిన సెకండ్ టైంలోనే నన్ను స్వంత మనిషిలా చూసుకుంది. సైఫ్‌ని నేను మొదటిసారి ఆనంద్ మహీంద్రా ఆఫీస్‌లో కలిశాను. ఆ తర్వాత ఈ ఫ్యామిలీతో మంచి రిలేషన్ ఏర్పడింది. సినిమా అనేది వీరి రక్తంలోనే ఉంది. త్వరలోనే మీ ముందుకు ఇబ్రహీం అలీఖాన్‌ని పరిచయం చేయబోతున్నాను. అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ కరణ్ జోహార్ రాసుకోచ్చాడు. నటి శ్రీలీలతో కలిసి ఇబ్రహీం అలీఖాన్ రెస్టారెంట్‌లో నుంచి బయటికి వచ్చిన ఫొటోలు ఇటీవలే వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇబ్రహీం డెబ్యూ మూవీలో హీరోయిన్‌గా శ్రీలీల నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# 15 ఏళ్ల తరువాత పిలుపు వచ్చింది : తాప్సీ

15 ఏళ్లలో తొలిసారి నాకు ఎంతో ఇష్టమైన దర్శకుడి సినిమా వేడుకకు ఆహ్వానం వచ్చిందని అన్నారు హీరోయిన్ తాప్సీ. తాజాగా ఆమె 'బ్యాడ్‌గర్ల్' అనే చిత్ర టీజర్ లాంచ్ వేడుకలో పాల్గొన్నారు. ఈ వేడుక చెన్నైలో జరిగింది. మరి తాప్సీ చెబుతున్న ఆ ఇష్టమైన దర్శకుడు ఎవరు? ఏంటా కథ? అనే విషయంలోకి వస్తే.. బాలీవుడ్ దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యాడ్‌గర్ల్'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చెన్నై నగరంలో జరిగిన వేడుకలో విడుదల చేశారు. గ్రాస్‌రూట్ ఫిల్మ్ కంపెనీ పతాకంపై తెరకెక్కిన ఈ మూవీకి బాలీవుడ్ సంగీత దర్శకుడు అమిత్ త్రివేది స్వరాలు సమకూర్చారు. ఈయన తమిళ చిత్రానికి సంగీతం అందించడం ఇదే తొలిసారి. దర్శకుడు వెట్రిమారన్ వద్ద 'వడ చెన్నై', 'విచారణై' వంటి సినిమాలకు అసిస్టెంట్‌గా పనిచేసిన వర్షా భరత్ ఈ సినిమా ద్వారా దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. 'కమింగ్ ఆఫ్ ఏజ్ ఫ్యామిలీ డ్రామా'గా రూపొందిన ఈ మూవీలో ప్రధాన పాత్రను అంజలి శివరామన్ పోషించగా.. శాంతిప్రియ, హృద్ హారూన్, టీజే అరుణాచలం, శరణ్య రవిచంద్రన్ తదితరులు ఇతర పాత్రలలో నటించారు. ప్రస్తుతం ఈ సినిమా తుదిదశ చిత్రీకరణ జరుపుకుంటోంది.

# వేగంగా డ్యాన్స్ చేయడం ఆపేయండి..

## మహేశ్, ప్రభాస్, చరణ్, అల్లు అర్జున్ లకు షారుఖ్ ఖాన్ విజ్ఞప్తి

సౌత్ ఇండియా సినీ స్టార్లు మహేశ్‌బాబు, ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్, యశ్, రజనీకాంత్, విజయ్ తదితరులకు బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ కీలక సూచన చేశారు. వారందరూ తన స్నేహితులేనని పేర్కొన్న ఆయన.. వారు వేగంగా డ్యాన్స్ చేయడం ఆపాలని, ఎందుకంటే ఈ విషయంలో వారిని ఫాలో కావడం కష్టమని చెబుతూ నవ్వులు పూయించారు. దుబాయ్ వేదికగా జరిగిన 'గ్లోబల్ విలేజ్' కార్యక్రమానికి హాజరైన షారుఖ్ ఖాన్ వేదికపై డ్యాన్స్ చేసి ఉర్రూతలూగించారు. అనంతరం మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రభాస్ ప్రస్తుతం 'కింగ్' సినిమాలో నటిస్తున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో షారుఖ్ కుమార్తె సుహానా ఖాన్ కీలక పాత్రలో కనిపించనుంది. కాగా, షారుఖ్, నయనతార, విజయ్ సేతుపతి, ప్రియమణి ప్రధాన పాత్రల్లో నటించిన 'జవాన్' సినిమా రూ. 1000 కోట్లకుపైగా వసూలు చేసింది.







# అకీరాతో సినిమాకు 'పంజా' డైరెక్టర్‌ఆసక్తి



అవకాశం వస్తే తప్పకుండా పవన్ కల్యాణ్ తనయుడు అకీరాతో సినిమా చేస్తానని కోలీవుడ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ అన్నారు. పవన్ కల్యాణ్ హీరోగా 'పంజా' చిత్రాన్ని తెరకెక్కించి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన దర్శకుడు విష్ణువర్ధన్. ఆయన తాజా చిత్రం 'ప్రేమిస్తావా' ఈ నెల 30న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అకీరాతో దర్శకుడు విష్ణు సినిమా తెరకెక్కించనున్నారని ఇటీవల ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, అకీరాతో 'పంజా' సీక్వెల్'ని కానీ, వేరే సినిమాగానీ తీస్తున్నారా? అని మీడియా ప్రశ్నించింది. దానికి ఆయన స్పందిస్తూ, తానేదీ ముందుగా ప్రణాళిక చేయనని, దేనికైనా సమయం రావాలని, 'పంజా' కూడా ప్రణాళిక చేసి తీసింది కాదని పేర్కొన్నారు. 'పంజా' తర్వాత తెలుగులో మళ్లీ సినిమాలు చేయకపోవడంపై మాట్లాడుతూ.. తెలుగులో ప్రతిపాదనలు వచ్చిన సమయంలో వేరే ప్రాజెక్టులతో బిజీగా ఉన్నానని, అందుకే ఇక్కడ సినిమాలు చేయలేకపోయానని వివరణ ఇచ్చారు. ఒకవేళ తాను మరో తెలుగు సినిమా చేయకపోతే తన తల్లి ఊరుకోరని అన్నారు.

# వరుణ్ తేజ్ 15..

## హారర్ వేట మొదలైంది!



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన కెరీర్‌లో మళ్లీ బిగ్ హిట్ కొట్టే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల వచ్చిన సినిమాలతో ఊహించిన స్థాయిలో సక్సెస్ రాకపోయినా, వరుణ్ ఎప్పటికప్పుడు తన సినిమాల విషయంలో కొత్తదనాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. తాజాగా ఓ భారీ హారర్ కామెడీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. మెర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాను ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. ఇటీవల అధికారికంగా ఈ సినిమా ప్రకటన రాగా, ఒక క్రియేటివ్ పోస్టర్‌తో సినిమాపై అంచనాలు పెంచేశారు మేకర్స్. హారర్ నేపథ్యంలో కామెడీతో కూడిన వినోదాన్ని అందించేందుకు ఈ ప్రాజెక్ట్‌ను భారీగా ప్లాన్ చేస్తున్నారు. ఇక తాజాగా టీమ్ పూర్తిగా వియత్నాంలో సెటిలైంది. అక్కడ అద్భుతమైన లొకేషన్లను స్కౌటింగ్ చేస్తూనే, కథా చర్చలను కూడా ముగిస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే విడుదలైన చిత్ర యూనిట్ తాజా ఫోటోల్లో, వరుణ్ తేజ్ వియత్నాం బ్యాక్‌డ్రాప్‌లో స్టన్నింగ్ లుక్‌తో కనిపించారు. సహజంగా మెగా హీరోలకు అందం, స్టైల్ లో ఏ మాత్రం తగ్గదు. ఇప్పుడు వరుణ్ కూడా ఈ సినిమాకి తగ్గట్టు తన లుక్‌లో మార్పులు తీసుకొచ్చినట్లు కనిపిస్తోంది. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఫ్యాన్స్ ఈ సినిమాపై మరింత ఆసక్తి కనబరుస్తున్నారు. ఇది వరుణ్ తేజ్‌కు చాలా కీలకమైన సినిమా. ఇటీవల కొన్ని ప్రయోగాత్మక చిత్రాలు చేసినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఫలితాలు అందుకోవడం కుదరలేదు. అయితే, ఈ సారి భారీ బడ్జెట్‌తో, డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రత్యేకించి హారర్ కామెడీ అంటే తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆసక్తిగా ఎదురుచూస్తారు. అలాంటి జానర్‌లో మెగా హీరో చేయడం, దానికి తగిన స్కేల్‌లో సినిమా తెరకెక్కడం మరింత హైప్ క్రియేట్ చేస్తోంది. ఇక ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్‌గా థమన్ పని చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నో సూపర్ హిట్ ఆల్బమ్స్ అందించిన తమన్, ఈ హారర్ కామెడీకి ఎనర్జీని తీసుకురావడానికి ప్రత్యేకమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను అందించనున్నారని సమాచారం. ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్‌తో ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. విజువల్‌గా హై స్టాండర్డ్స్ తో రూపొందబోతున్న ఈ సినిమా, ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందించబోతుందని మేకర్స్ హామీ ఇస్తున్నారు. ఈ మూవీని ఒక పక్క కామెడీ, మరోపక్క అద్భుతమైన విజువల్స్‌తో రూపొందించేందుకు టీమ్ అన్ని చర్యలు తీసుకుంటోంది.

# గుజరాత్ సీఎంను కలిసిన మోహన్ బాబు, విష్ణు



టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు, తన కుమారుడు మంచు విష్ణుతో కలిసి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ను కలిశారు. ఈ విషయాన్ని మోహన్ బాబు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సీఎంతో కలిసి దిగిన ఫొటోలను కూడా ఆయన పంచుకున్నారు.
మంచు విష్ణు, శరత్ కుమార్, నటుడు ముఖేశ్ రిషిలతో కలిసి ఆయన ఈరోజు ఉదయం గుజరాత్ సీఎంను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ కళాకారుడు రమేశ్ గొరిజాల వేసిన పెయింటింగ్‌ను బహుమతిగా అందజేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ మోహన్ బాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. ఫొటోలను పంచుకున్న ఆయన ఎంతో ఆనందంగా ఉందని ట్వీట్ చేశారు. "మంచు విష్ణు, శరత్ కుమార్, ముఖేశ్ రిషి, వినయ్ మహేశ్వరితో పాటు గౌరవనీయులైన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ని కలవడం చాలా ఆనందంగా ఉంది. మాకు ఆయనను కలిసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఆయన ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నా. ఈ సందర్భంగా విష్ణు ఆయనకి ప్రఖ్యాత తెలుగు కళాకారుడు రమేశ్ గొరిజాల పెయింటింగ్‌ను బహుమతిగా ఇచ్చారు. గుజరాత్ రాష్ట్రాన్ని మరింత పురోగతివైపు నడిపిస్తున్న డైనమిక్ లీడర్‌గా ఆయన ఈ విజయాన్ని కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నా" అని మోహన్ బాబు ట్వీట్‌లో రాసుకొచ్చారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656